RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 48 పేజీలు: 08 శనివారం 02 ఆగస్ట్ 2025

# తోక తిప్పితే కట్ చేస్తా..



ప్రజా గొంతుక డెస్క్ వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.క్షణం కూడా ఆలోచించకుండా తోక కత్తిరిస్తానని మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేలపైనా దూషణలకు దిగుతున్నారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి. నాయకుడే రెచ్చగొడితే.. కింది స్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని మారాలి' అని సీఎం చంద్రబాబు హితవు పలికారు.


# ప్రజాప్రతినిధి మాట్లాడాల్సిన మాటలా?

ప్రజా గొంతుక డెస్క్ సీఎం చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెంప చెళ్లుమనిపించాలనిపిస్తుందా?" ఇదిప్రజాప్రతినిధి మాట్లాడాల్సిన మాటలా? అంటూ ప్రశ్నించారు.ముఖ్యమంత్రి పదవిలో ఉండి విలేఖరులపై ఇలా మాట్లాడడం సబబా? అని అడిగారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. భౌతిక దాడికి దిగాలనిపిస్తుంది అని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ప్రజాస్వామ్యంలోని నాల్గవ స్తంభమైన పాత్రికేయులపై పరుషంగా మాట్లాడడం రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయనే దానికి తార్కాణం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంకా ఈ కర్కశ కాంగ్రెస్ నేతల టార్గెట్ లిస్టులో ఇంకెందరు ఉన్నారో ఇంకెవరు ఉన్నారో అంటూ అనుమానం వ్యక్తం చేశారు.



# సుఖీభవ కాదు.. దుఃఖీభవ

ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వం రైతులకు ఇస్తున్నది అన్నదాత సుఖీభవ కాదని, దుఃఖీభవ అని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 76.07 లక్షల మంది రైతులుంటే కేవలం 47 లక్షల మందినే అన్నదాత సుఖీభవకు ఎంపిక చేశారని వ్యాఖ్యానించారు. వడపోతల పేరుతో 30 లక్షల మంది రైతులకు టోకరా పెట్టారని విమర్శించారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వమే రూ.20వేలు ఇస్తుందని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు ఊదరగొట్టారని, గెలిచిన తర్వాత కేంద్రం ఇచ్చే రూ. 6వేలతో ముడిపెట్టి నాలుక మడతేశారని ఎద్దేవా చేశారు.






# వైటీపీఎస్ మొదటి యూనిట్ ప్రారంభం

ప్రజా గొంతుక డెస్క్ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని స్టేజ్ -1 లోని 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన ఒకటవ యూనిట్‌ను శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించి జాతికి అంకితం చేశారు.డిసెంబర్ చివరి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని అన్ని యూనిట్లను పూర్తిచేసి 2026 జనవరి నుండి పూర్తిస్థాయిలో విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకుగాను నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పని చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.అదేవిధంగా టౌన్‌షిప్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల, ఆస్పత్రులు నిర్మించి, అంబులెన్స్ ఏర్పాటు చేసి పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా మేలు జరిగేలా చూడాలన్నారు



# కేసీఆర్, కేటీఆర్‌కు విలువలు లేవు

ప్రజా గొంతుక డెస్క్ కేసీఆర్,కేటీఆర్ లకు విలువలు లేవని సంచలన వ్యాఖ్యలు చేశారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని మొదట ఉల్లంఘించిందే బీఆర్ఎస్ పార్టీ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# సామాన్యుడిగా ఆటోలో సీఎం

ప్రజా గొంతుక డెస్క్ పెన్షన్ల పంపిణీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.గూడెంచెరువు గ్రామం నుంచి ప్రజావేదిక వద్దకు ఆటోలో వెళ్లారు

# ఎవడు పడితే వాడు జర్నలిస్టు..

## సీఎం రేవంత్ తీవ్ర వ్యాఖ్యలు



ప్రజా గొంతుక డెస్క్ జర్నలిస్టులను ఉద్దేశించి షాకింగ్ కామెంట్లు చేశారు. మారుతున్న జర్నలిజం పోకడలను తీవ్రంగా తప్పుబట్టారు. ఇదివరకు జర్నలిస్టులకు అన్ని రంగాలపైన పట్టు ఉండేదని గుర్తుచేశారు.

ఇదివరకు తమ భావజాలాన్ని ప్రజలకు వివరించేందుకు పత్రికలను నడిపేవారని.. ఇప్పుడు రాజకీయ పార్టీల పత్రికలు వింత పోకడలు పోతున్నాయని ఆరోపించారు. సంపాదనను కాపాడుకోవడానికి, తప్పులను కప్పిపుచ్చేందుకు కొన్ని రాజకీయ పత్రికలు పనిచేస్తున్నాయని రేవంత్ విమర్శించారు. మొత్తానికి జర్నలిస్టు అనే పదానికి అర్థమే లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిజంలో వింత పోకడలకు రాజకీయ పార్టీలు తోడైనట్లు రేవంత్ వివరించారు. వీరంతా వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. జర్నలిజం ముసుగులో కొందరు పార్టీల పత్రికల కోసం పనిచేస్తున్నారని దీన్ని ప్రజలు నిశితంగా గమనించాలని కోరారు. అసలు జర్నలిస్టులు ఎవరైతే ఉన్నారో.. వారు సదస్సులు నిర్వహించి జర్నలిస్ట్ అనే పదానికి అర్థం చెప్పాలని రేవంత్ సూచించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 02 ఆగస్ట్ 2025



## హాలియా మున్సిపాలిటీలో

### శుక్రవారం డ్రై డే దోమల నివారణ

నల్లగొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:01

దోమల వల్ల వచ్చే వ్యాధులు (మలేరియా,డెంగ్యూ మొదలైనవి) నివారించండి!

ప్రతి శుక్రవారం "డ్రై డే"గా పాటించండి %-% ఇంటి లోపల, బయట నిలువ నీరు లేకుండా చూడండి.పాటించవలసిన ముఖ్య సూచనలు:1 ఇంట్లో నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలి. ఇంటిని శుభ్రంగా ఉంచాలి. 2 పాత టైర్లు, కొబ్బరిచిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కప్పులు,టీ కప్పులు తొలగించాలి. 3 వారానికి ఒకసారి నీటి డబ్బాలు, డ్రములు శుభ్రపరచాలి. 4 కూలర్లు, ఫ్రిజ్, ఏ సిలలో నీరు నిల్వ కాకుండా పరిశుభ్రంగా ఉంచాలి. 5 కిటికీలు, డోర్లకు దోమల జాలీలు అమర్చుకోవాలి. 6 పరిసరాల్లో నీటి గుంతలు పూడ్చాలి. పెద్ద నీటి నిల్వల్లో ఇంజనాయిల్/ఆయిల్ బాల్స్ వేయాలి. 7 డోర్లు, వాష్‌రూమ్స్ మూలల్లో "హిట్ బ్లాక్" స్ప్రే వాడాలి. 8 పిల్లలు మరియు పెద్దలు ఫుల్ స్లీవ్స్ దుస్తులు ధరించాలి. 9 మస్కిటో రిపెలెంట్లు వాడాలి (కోయిల్స్, లిక్విడ్స్, క్రీములు). గుర్తుంచుకోండి:దోమలు కుట్టకుండా ఉండాలంటే, దోమలు పుట్టకుండా చేయాలి!

## ఓయూలో డా. అన్నాభావు సాఠె 105వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- ఉస్మానియా యూనివర్సిటీలో సాహిత్య సామ్రాట్ డా. అన్నాభావు సాఠె 105వ జయంతి వేడుకలు మాంగ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో శుభ్రంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ముందుగా



అన్నాభావు సాఠె చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. జంపాల రాజేష్ మాట్లాడుతూ, "పాఠశాలకు వెళ్లకుండానే ఏకలవ్యుడిగా విద్యను సొంతంగా సాధించి, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కవి, రచయితగా వెలుగొందిన డా. అన్నాభావు సాఠెను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి. వారి సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకురావడంలో ఓయూ విద్యార్థులు ముందుండాలి," అని పిలుపునిచ్చారు.మాంగ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంబ్లే శంకర్ మాంగ్ మాట్లాడుతూ, మాంగ్ కులానికి తహశీల్దార్ కార్యాలయం ద్వారా వెంటనే కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని, మాంగ్ సమాజ అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, విద్యార్థుల కోసం గురుకులాల్లో ప్రత్యేక కోటా సీట్లు కేటాయించాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఏజెన్సీల్లో నివసిస్తున్న మాంగ్ ప్రజలకు పాత పహాణి ఆధారంగా రైతులకు లభించే అన్ని ప్రయోజనాలు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి డా. చందు, అమృతం కళ్యాణ్, జంపాల రాంబాబు, వెంకట్, సతీష్, శేఖర్, విజయ్, సాయికిరణ్, విక్రమ్, గాయక్వాడ్ చంద్రశేఖర్ మాంగ్ (రాష్ట్ర సంయుక్త కార్యదర్శి), హైదరాబాద్ కమిటీ అధ్యక్షుడు కె. సుధాకర్ మాంగ్, ప్రధాన కార్యదర్శి ఎస్. దిలీప్ మాంగ్, సిఎచ్. ఉద్ధవ్ మాంగ్, కె. అనిల్ మాంగ్, ఎన్. సాయి మాంగ్, మహిళలు, విద్యార్థులు, మాంగ్ సమాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల హృదయంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న ప్రజా నాయకులు కూన వెంకటేష్ గౌడ్

### -బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



గాజులరామారం ఆగస్టు 01(ప్రజా గొంతుక)కుత్బుల్లాపూర్ 125 - గాజుల రామారం పరిధిలోని కె.వి.ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన "కూన వెంకటేష్ గౌడ్ విగ్రహావిష్కరణ" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కూన వెంకటేష్ విగ్రహానికి పూలమాలవేసి వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నిరాడంబరుడు, పేదల పాలిటి పెన్నిధి కూన వెంకటేష్ గౌడ్ అని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలతో పేదల అభ్యున్నతికై కృషిచేసిన నేత కూన వెంకటేష్ గౌడ్ ప్రజల గుండెల్లో కలకాలం ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, హమీద్, శివా నాయక్, జునైద్, ప్రసాద్, వాహీద్, గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కూన వెంకటేష్ గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

గాజులరామారం ఆగస్టు 01(ప్రజా గొంతుక)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సహృదయులు కీ"శే కూన వెంకటేష్ గౌడ్ సేవలు,జ్ఞాపకాలు చిరుకాలం ప్రజల మదిలో మేదిలే విధంగా తన కుమారులు కూన శ్రావణ్ గౌడ్, కూన గౌరిశంకర్ గౌడ్ తన కుటుంబ సభ్యులు గాజులరామారంలో కెవిఎస్ కన్వెన్షన్ లో కీ"శే కూన వెంకటేష్ గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.శుక్రవారం వారం కీ"శే కూన వెంకటేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా కెవిఎస్ కన్వెన్షన్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కూన అంత్తయ్య గౌడ్ లు విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం సహృదయులు కీ"శే కూన వెంకటేష్ గౌడ్ జ్ఞాపకార్ధంగా తన కుమారులు శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి బంగారు తోరణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, కూన కుటుంబ సభ్యులు, నాయకులు, ప్రజలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## నెక్కొండ లో భారీ ర్యాలీ



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నవత ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవ సందర్భంగా నగరంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన మీటింగ్ లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నవత ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రంజిత్ రెడ్డి , మాట్లాడుతూ నెక్కొండ ఆటో కార్మికులకు వారి సొంత డబ్బులతో ఇన్సూరెన్స్ చేపిస్తానని హామీ ఇచ్చారు ఎస్సై మహేందర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు మండలానికి వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రయాణికులను జాగ్రత్తగా తీసుకువెళ్లాలని ఎక్కువ మందిని ఎక్కించి ప్రమాదాలకు గురి కాకుండా చూసుకోవాలని ప్రతి డ్రైవర్ యూనిఫామ్ దరించాలని ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా మసులుకోవాలని అదేవిధంగా రాత్రి వేళలో వచ్చిన ప్రయాణికులను జాగ్రత్తగా వారి వారి గ్రామాలకు క్షేమంగా గమ్యాన్ని చేర్చాలని ప్రతి డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పకుండా ఉండాలని ఎక్కువ మందిని ఆటోలో ఎక్కించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల తాసిల్దార్ వి రాజ్ కుమార్ , నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ , మండల ఆటో యూనియన్ అధ్యక్షులు మోడెం సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా తిరుమల్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, శ్రీరంగం శ్రీనివాస్, ఊళ్లేరావు ప్రభాకర్ ,ఇదునూరి రాంచంద్రూ, పెండ్యాల రాజు, ఒగ్గుల ప్రభాకర్ ,ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న తుంగతుర్తి రవి



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ విష్ణుపురి కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి వద్ద ఈరోజు భూమిపూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి భూమిపూజ కార్యక్రమం లో పాల్గొని, లబ్ధిదారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"ఇంకా ఇల్లు లేని అర్హులెవరైనా మిగిలి ఉంటే, వారు తప్పకుండా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేయాలి. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హునికి అందాలన్నదే మా సంకల్పం. ఈ ఇళ్ల ద్వారా పేదవారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రేఖ , విష్ణుపురి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అమర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీ యం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



నల్లగొండ జిల్లా ప్రతినిధి: షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు: 01నల్గొండ జిల్లానాగార్జున సాగర్ నియోజక నిడమనూరు మార్కెట్ ఆఫీస్ లో 15 మంది లబ్ధిదారులకు 4,12,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం బంటు వారి గూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన శ్రీరాములు (52000), వేంపాడు గ్రామానికి చెందిన లింగంపల్లి మంగమ్మ (15,000) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్,పోలె రవి,చెరక శ్రీను, మెరుగుశ్రీను,రాజు,సుజయ్,శంకర్,బోల్లెపల్లి రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## 77 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు..

రక్తదానం చేసే వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువ..



కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు 77 వ సారి రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడడం మాత్రమే కాకుండా రక్తదానం చేసిన వారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గుండె సంబంధిత,కొలెస్ట్రాల్,క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అన్నారు రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని రక్తదానం చేయడానికి ఇప్పటికీ సమాజంలో కొంతమంది వెనకడుగు వేస్తున్నారని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,టెక్నీషియన్ ప్రమోద్ లు పాల్గొనడం జరిగింది.

## పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం ప్రిన్సిపల్ ఐలయ్య.



నల్గొండ జిల్లా ప్రతినిధి: షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:01 పేద విద్యార్థులకు వరం.. పాలిటెక్నిక్ కోర్సు పాలిటెక్నిక్ డిప్లొమా.. భవిష్యత్తుకు పునాది ఆగస్టు 11 వ తేదీ స్పాట్ సీట్ల కేటాయింపుసివిల్ ఇంజినీరింగ్: 24 సీట్లు ఎలక్ట్రికల్ఇంజినీరింగ్: 08 ఖాళీలు సీట్లు కు దరఖాస్తుల ఆహ్వానంనాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఐలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఒకటిగా పేరుగాంచిన నాగార్జునసాగర్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రతి సంవత్సరం వివిధ కోర్సుల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున చేరుతున్నారని ఆయన తెలిపారు. సాంకేతిక విద్య కున్న ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో ఉద్యోగ పరంగా ఎంతో ప్రాముఖ్యత గాంచిన పాలిటెక్నిక్ సాంకేతిక విద్య నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్తుకు మార్గదర్శనం చూపిస్తుందని ప్రిన్సిపాల్ అన్నారు. నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గల సివిల్ ఇంజినీరింగ్: 24 సీట్లు ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్: 08 ఖాళీలు సీట్లు కు దరఖాస్తుల ఆహ్వానం వీటి కోసం ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించిందని ప్రిన్సిపాల్ ఐలయ్య తెలిపారూగార్జునసాగర్ పాలిటెక్నిక్ కళాశాలఈ నేపథ్యంలో ఆధునిక టెక్నాలజీకి అనుకూలంగా, డిమాండ్ ఉన్న కోర్సులను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నది. నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యార్థుల సంరక్షణతోపాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అధ్యాపకులకు.హాజరునమోదుకు బయోమెట్రిక్ విధానాన్ని ఉపయోగిస్తున్నారు. పాలిసెట్ రాసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అడ్మిషన్ విధానాన్ని వివరించేందుకు ప్రతి ఏటా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# హర్ష టయోటా యూస్డ్ కార్స్ మేళా ప్రారంభం

నిజాంపేట్ ఆగస్టు 01(ప్రజా గొంతుక)నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ మెయిన్ రోడ్డులో హర్ష టయోటా మెగా ఎక్స్ఛేంజ్ కార్స్ ఎక్స్ఛేంజ్ మేళా శుక్రవారం ప్రారంభమైంది. ఈనెల ఒకటి నుంచి మూడు రోజులు పాటు సాగే మేళాకు ఎన్.ఎం.సి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, నాచారం మురళి యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారుపలు ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హర్ష టయోటా వైస్ ప్రెసిడెంట్ వైవి స్వామి , జనరల్ మేనేజర్ రాజ్ శేఖర్, సేల్స్ మేనేజర్ లు స్వరూప్ రాజ్, కృష్ణారెడ్డి, వేణు బాబు, మార్కెటింగ్ మేనేజర్ శంకర్, నాయకులు శంకర్, మధు, తదితరులు పాల్గొన్నారు.



# ఈపాస్ ద్వారానే ఎరువులు అమ్మాలి... ఏడిఏ సంగీతలక్ష్మి

ప్రజా గొంతుక ప్రతినిధి/ఆగస్టు 1(మల్దకల్)మల్దకల్ మండలంలోని ఎరువుల దుకాణాలని ఎడిఎ సంగీత లక్ష్మి తనిఖీ చేశారు. ఏల్కూర్ లోని ఆగ్రో రైతు సేవ కేంద్రం ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన ఎరువుల డీలర్స్ రైతులకి అవసరం మేరకు ఎరువులను అందుబాటలో ఉంచాలని ఈ పాస్ మెషిన్ ద్వారానే అమ్మకాలు చెయ్యాలని, స్టాక్ బోర్డు ఉంచాలని మరియు ఎంఆర్పీ ధరలకే అమ్మాలని లేనిచో తగు చర్యలు తీసుకుంటారు ఆదేశించారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి కె. రాజశేఖర్ మాట్లాడుతూ మండలంలో ఎరువుల కొరత లేకుండా రైతులకి చూడాలని సూచించారు.

# విధులు నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలి

## ఆర్ బి వి ఆర్ ఆర్ డైరెక్టర్ అబిలాష్ బిస్త్




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా శుక్రవారం సిసిసి నస్పూర్ సింగరేణి కాన్ఫరెన్స్ హల్ లో మంచిర్యాల జోన్ పరిధి లోని డీసీపీ, ఏసీపీ, ఎస్ హెచ్ ఓ మహిళా పోలీస్ అధికారులు, తో , ఆర్ బి వి ఆర్ ఆర్ డైరెక్టర్, అభిలాష్ బిస్త్ సమావేశం నిర్వహించినారు డీసీపీ/ఏసీపీ/ఎస్ ఎచ్ ఓ మహిళా పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ డ్యూటీ లలో మ్యాన్ ఉమెన్ వేరు వేరు లేవు అన్నారు. పోలీస్ శిక్షణ సమయంలో మెన్ తో ఉమెన్ శిక్షణ సమానంగా ఉంటుంది అక్కడ క్షేత్ర స్థాయి డ్యూటీల విషయంలో అలా చేయడం లేదు అన్నారు. పోలీస్ స్టేషన్ లలో రిసెప్షన్, రికార్డు వర్క్,సి సి టీ ఎన్ ఎస్ టెక్ టీమ్, ఇతర పోలీస్ స్టేషన్ లో విధులతో పాటు బయట డ్యూటీ లు కమ్యూనిటీ పోలిసింగ్ ప్రోగ్రాం, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్, పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, క్రైమ్ డ్యూటీ లు, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, బందోబస్త్ డ్యూటీ లు మెన్ తో సమానంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎప్పుడు నీట్ టర్న్ అవుట్ మెయింటైన్ చేయాలి. పోలీస్ స్టేషన్ లో స్కూటీ లు ఏర్పాటు చేయాలి, మహిళా సిబ్బంది కి డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి, మంచిర్యాల జోన్ సీఐ, ఇన్స్పెక్టర్, ఎస్ ఐ లు, మహిళ సబ్ ఇన్స్పెక్టర్ లు, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులను కాపాడాలన్న కార్పోరేటర్ జగన్



జగద్గిరిగుట్ట ఆగస్టు 01(ప్రజా గొంతుక)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబందించిన చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను తొలగించొద్దని శుక్రవారం స్థానిక కార్పోరేటర్ కొలుకుల జగన్ తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కుటుంబాలకు చెందిన నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం పక్కన, మసీదుకు ఎదురుగా గల స్థలంలో తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలను పోసించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాని ప్రస్తుతం జిహెచ్ఎంసి అధికారులు షాపులకు ఇబ్బంది కలుగకుండా చేపట్టిన ప్రహరీ గోడ నిర్మాణపనులను అర్ధాంతరంగా ప్లాన్ మార్చి (డబ్బాలు) షాపులను తొలగించి ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నందున ఆలా తొలగిస్తే చిరువ్యాపారులు తమ జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి అట్టి పనులను వెంటనే నిలిపివేసి, చిరువ్యాపారుల(డబ్బాలు) షాపులను తొలగించకుండా వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా యధావిధిగా గత ప్లాన్ ప్రకారం నిర్మిస్తున్న ప్రహరీగోడా పనులను కొనసాగించాలని అధికారులకు సూచించారు.చిరు వ్యాపారాలను యధావిధిగా కొనసాగించుకుని తమ జీవనాన్ని కొనసాగించుకునే విధంగా మునిసిపల్ అధికారులు సహకరించాలని కోరారు. అందుకు మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి తప్పకుండా చిరువ్యాపారులకు ఇబ్బంది కలుగకుండా వారి (డబ్బాల) షాపుల వెనకనుండి గత ప్లాన్ ప్రకారం ప్రహరీ గోడ నిర్మిస్తామని, వారికి న్యాయం జరిగేవిదంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్జికె నాయకులు, సంక్షేమ సంఘం నాయకులు, చిరువ్యాపారులు ధర్మారపు అంజయ్య, భాన్సాడ వెంకటేష్, నాగభూషణం, ఇస్త్రారీ, నర్సింహా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసిన పోలీసులు



ప్రజా గొంతుక ప్రతినిధి/ఆగస్టు 1(మల్దకల్)మల్దకల్ మండల పరిధిలోని తాటికుంట రిజర్వాయర్ నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్ను మల్దకల్ పోలీసులు సీజ్ చేశారు.పెంచికలపాడు గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ తాటికుంట డ్యాం నుంచి ఇసుక ని అక్రమంగా మద్దెలబండ గ్రామము మీదుగా మల్దకల్ గ్రామానికి తరలిస్తుండగా మల్దకల్ ఎసై నందికర్ ఆదేశాల మేరకు సిబ్బంది తెలుగు లక్ష్మన్న, నవీన్ ట్రాక్టర్ ను తనిఖీ చేసి మల్దకల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ట్రాక్టర్కు ఇసుక అనుమతి పత్రాలు అడుగగా డ్రైవర్ ఎలాంటి పత్రాలు లేవని తెలిపారు.పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


# కేంద్రీయ విద్యాలయం స్థాపనకొరకుస్థల పరిశీలన




మల్దకల్ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం స్థాపనకు స్థలం పరిశీలన మరియు ప్రస్తుత సంవత్సరంలో తాత్కాలికంగా ప్రారంభించడానికి మల్దకల్ లో గల హరిత టూరిజం హెూటల్ ఎండోమెంట్ స్థలంలో ఏర్పాటు చేయుటకు కేంద్రీయ బృందం పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ అబ్దుల్ ఘని గారు,పి కృష్ణవేణి అసిస్టెంట్ కమిషనర్ ప్రాంతీయ కార్యాలయం హైదారాబాద్ ,కేంద్రియ విద్యాలయ సంఘటన్.,పాయల్ ప్రియదర్శిని,కేంద్రీయ విద్యాలయ కర్నూల్ ప్రిన్సిపాల్, హరి ప్రసాద్ టీచర్ కర్నూల్ , మండల తహశీల్దారు ఝాన్సీ రాణి, మండల విద్యాధికారి జి సురేష్, విద్యాశాఖ సూపరింటెండెంట్ వీర శేఖర్, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శాంతిరాజు ,మండల సర్వేయర్ హరికృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లను సీఎం రేవంత్ రెడ్డి

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల జిల్లా శుక్రవారం తాండూర్ మండల కేంద్రంలో ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం యూనియన్ అధ్యక్షులు హబీబ్ పాషా ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసినారు ఈ సందర్భంగా తాండూర్ ఆటో యూనియన్ అధ్యక్షులు హబీబ్ జనరల్ సెక్రెటరీ కొత్త శంకర్ కో శాధికారి పోరగండి సుధాకర్ మాట్లాడుతూ ఇవాళ ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం జరుపుకోలేని దయనీయ పరిస్థితిలో ఉన్న ఆటో డ్రైవర్ల ఐక్యతను చాటుకోవడం కోసం తప్పనిసరి పరిస్థితిలో ఈ కార్యక్రమం జరుపుకుంటున్నామని ఆటో కార్మికులకు ఎ లాంటి సమస్య వచ్చిన ఇప్పటివరకు మా ఆటో యూనియన్ తరపున సహాయ సహకారాలు అందిస్తూ కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని ఇక ముందు కూడా అందరూ సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతామని ఆటో డ్రైవర్స్ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని డ్రైవర్ వృత్తిలో అనునిత్యం ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని గ్రహించి మద్యం సేవించి ఆటోలు నడపరాదని మన వెనుక కుటుంబాలు ఉన్నాయి కాబట్టి మనకేదైనా ప్రమాదం జరిగితే మన కుటుంబం ఇబ్బందుల పాలవుతుందనే విషయాన్ని గుర్తు చేశారు . ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవ వేదికగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకానికి మేము వ్యతిరేకం కాదని ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటికే 87 మంది ఆత్మహత్య చేసుకుని చనిపోయారని ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో కార్మికులకు 2023 ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు సంక్షేమ కూడా ఏర్పాటు చేస్తామని సంవత్సరానికి ?12,000 ఇస్తామని వాగ్దానం చేసి ఇప్పటివరకు వాటి ఊసు కూడా ఎత్తడం లేదు అని ఇప్పటికైనా రాబోయే అసెంబ్లీ సమావేశాలలో ఆటో డ్రైవర్ల కోసం చర్చించి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి మాకు న్యాయం చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చంద్ ఖాన్ సలహాదారులు విద్యాసాగర్, తోటి ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.




# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా బాధ్యులు ప్రదీప్ పై సిఐడి అధికారులకు ఫిర్యాదు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల శుక్రవారం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా బాధ్యులు ప్రదీప్ పై హైదరాబాద్ సిఐడి కార్యాలయంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పైడిమల నర్సింగ్ జిల్లా కోఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు టి సి ఏ రాష్ట్ర కమిటీ సభ్యులు ఫిర్యాదు చేసినారు గత 15 సంవత్సరాలుగా బీసీసీఐ పంపే లక్షలాది రూపాయలు అవినీతి జరిగిందని గతంలో మంచిర్యాల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ భాస్కర్ కి ప్రదీప్ పైన కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. దీనిపై ఇంత వరకు ఎటువంటి విచారణ చేయలేదని రాష్ట్ర సిఐడి కార్యాలయంలో సాక్షాదారలతో ఇప్పుడైనా ప్రదీప్ పై విచారణ జరిపి కేసు నమోదు చేసి దుర్వినియోగమైన నిధులను మంచిర్యాల జిల్లా క్రికెట్ క్రీడాకారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 02 ఆగస్ట్ 2025

# మరణం ఎంతో సహజం..

# మరణం అంటే కన్నుమూత..

మూసిన కళ్ళు మరో ఇద్దరిలో తెరుచుకుంటాయి... అదే నేత్రదానం యొక్క గొప్పతనం (నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్:ఆగస్టు :01 తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారు తీవ్ర దిగ్భ్రాంతులో ఉంటారు ఎంతో మనోవేదనకు గురి అవుతూ విషాదకరమైన వాతావరణంలో ఆ కుటుంబ సభ్యులంతా ఉన్నప్పటికీ, వారిలో ఒకరి మదిలో వచ్చిన ఆలోచన నేత్రదానం... స్వర్గస్తులైన తమ వారి నేత్రదానం ద్వారా మరో ఇద్దరిలో జీవించే ఉంటారు, ఇద్దరు కార్నియల్ అంధులకు కంటి చూపు రావటమే కాకుండా రెండు కుటుంబాలలో సంతోషకరమైన వాతావరణాన్ని నింపుతుంది అనే మానవతా విలువలతో కూడిన ఆలోచనతో ముందుకు వచ్చి నేత్రదానం చేయించాలి అని కుటుంబ సభ్యులంతా నిర్ణయించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ వారిని సంప్రదించి నేత్రదానం చేయిస్తున్నారు..గత సంవత్సర కాలంలో నేత్రదానాలు చేసిన 157 కుటుంబాల వారికి , పార్థివదేహధానం చేసిన నాలుగు కుటుంబాల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మరియు ఈ నేత్రదాతలకు పార్థివ దేహదాసులకు నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లయన్ కె వి ప్రసాద్ మాట్లాడుతూ 2024 ఆగస్టు 1వ తారీఖున నాగరాజు అనే వ్యక్తి స్వర్గస్తులైన సమాచారంతో వారి కుటుంబ సభ్యులను సంప్రదించి నేత్రదానం చేయించామని తదుపరి కాలంలో ఇది ఇలానే కొనసాగుతూ ఇప్పటివరకు 157 మంది నుండి 314 కార్నియా అను కంటి పొరలను సేకరించి 314 మంది కార్నియల్ అంధులకు కంటిచూపును అందించగలిగామని తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరినాథ్ కడిమి, మాట్లాడుతూ ఈ నేత్రదానం చేయించే క్రమంలో నాలుగు కుటుంబాల వారు తమ ప్రియమైన వారి శరీరాన్ని కూడా దానం చేస్తామని తెలుపగా నల్గొండ ప్రభుత్వ మెడికల్ కాలేజీ కు అందింపచేసామని ఇది మెడికల్ విద్యార్థులకు శాస్త్ర పరిశోధనలకు ఎంతో ఉపయోగపడుతుందని వీరి మనోధైర్యానికి ధన్యవాదాలు తెలిపారు. మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించాలని పార్థివ దేహం ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 12 నుంచి 15 గంటలలోగా నేత్రదానం చేయించవచ్చని మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలిపారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా లలో ఈ నేత్రదాన విషయాలను తెలుసుకొని ఎంతోమంది స్ఫూర్తి పొంది ముందుకు వచ్చే నేత్రదానాలు చేయిస్తున్నారని వీరందరి త్యాగానికి నమస్సుమాంజలు అర్పిస్తున్నామని సోషల్ మీడియా ఇంపాక్ట్ లీడర్ ఏచూరి శైలజ తెలిపారు. ఈ నేత్రదాన మహా ఉద్యమానికి తమ డాక్టర్ల అసోసియేషన్ పూర్తి మద్దతు తెలుపుతున్నామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దామోదర్ యాదవ్ సెక్రటరీ డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. కోఆర్డినేటర్ శ్రీమతి కోట సరిత మాట్లాడుతూ నేత్రదానం, అవయవదానం గూర్చి ప్రచారం చేస్తున్న మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ పాటు కృతజ్ఞతా పూర్వక సన్మానాలను చేశారు.నేత్రదానం పై మరింత సమాచారం కొర తమ ఫోన్ నెంబర్లు 904080775 లేదా 9948143299 ట్రస్ట్ ట్రెజరర్ జి. లింగయ్య తెలిపారు.నేత్రదాతలకు, పార్థివ దేహ దాతలకు నివాళులు అర్పిస్తూ, మరణం తర్వాత కూడా మరొకరికి సహాయపడిన వీరంతా ధన్యజీవులని వీళ్లంతా కులం మతం ప్రాంత భేదాలు లేకుండా స్వర్గంలో ఉంటారని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కక్కిరేణి శ్రీనివాస్ తెలిపారు.



ఇట్లు చంద్రశేఖర్ చిరునోముల కోఆర్డినేటర్ ఐ డొనేషన్ సెంటర్ లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్.9948143299



## పేదోడి కల నెరవేరు స్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 01 ఆగస్టు 2025.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం.చెన్నారావుపేట మండలం ఝుల్లి గ్రామంలో ,కాంగ్రెసు ప్రభుత్వం చేపట్టిన మహోత్తర కార్యక్రమాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒకటని , కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాధవత్ బాలు నాయక్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి సహకారం తో, ఝుల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినవి ఈరోజు బేస్మెంట్ లెవల్ పూర్తి కాగా మొదటి విడత 100000(లక్ష ) రూపాయలు 11 మంది కి మంజూరు అయినా సందర్భంగా, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్ర పటానికి ఝుల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాధవత్ బాలు నాయక్, సొసైటీ డైరెక్టర్ దొంతరబోయిన కొమ్మలు, మాజీ సర్పంచ్ జరుపుల మారి బిక్షం, మాజీ ఉప సర్పంచ్ గంధం బాలరాజు, జరుపుల ప్రవీణ్,మంద శంకర్,బిట్ల శ్రీనివాస్, పింగిలి రజినీకార్ రెడ్డి,బోడ కిషన్, బోడ జుమ్లాల్,బోడ విజేందర్,గాదె కర్ణాకర్, బాలు, స్వామి,వంగపండ్ల రాజు, పిల్లల వీరన్న, మెండె విజేందర్,మహమ్మద్ ఆసిఫ్, ఇండ్ల సునీల్, భూక్యా సంతోష్,దొంతరబోయిన సురేష్,మేర్గు విజేందర్,సముద్రాల బిక్షం,కొర్ర శాంత భద్రు, జరుపుల సురేష్,విజయ్,శ్రీను, యాకుబ్,రాదారపు యాకాబ్రం,సుమన్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## ఇబ్రహీంపేటలో భారీ అగ్ని ప్రమాదం.



మంటలు ఆర్పుతున్న ఆపదమిత్ర జిమ్ శివ (నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:01 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామంలో పిల్లి వెంకయ్యఅనే రైతు ఇంట్లో గుడిసకి మంటలు అంటుకోగా.భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది, విషయం తెలుసుకున్న వెంటనే ఆపదమిత్ర జిమ్ము శివ మరియు చిత్రం మధు,గ్రామ ప్రజలు తక్షణమే సకాలంలో స్పందించి మంటలు ఆర్పడం జరిగింది..

## ఆర్ అండ్ బి రోడ్ నుండి పోచమ్మ గుడి వద్దకు విద్యుత్

## నిమిత్తంలైన్ - విద్యుత్ పరికరాలు బహుకరించిన కృష్ణ చైతన్య.



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 01 ఆగస్టు 2025. గత 50 సంవత్సరాల నుండి చెన్నారావుపేట కాలనీలో, పోచమ్మ గుడి వద్దకు మహిళలు బోనాలతో వెళ్లాలంటే అట్టి దారికి వెలుతురు లేక మహిళలు, ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు .ఒక ప్రక్క వాన పడుతుండగా రోడ్డు బురద మయమై వెలుతురు లేక అట్టి దారి గుండా వెళ్లడానికి చాల ఇబ్బందులు పడేవారు .ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీ సిబ్బందిని లైట్లు పెట్టమని గ్రామస్తులు వేడుకొనేవారు .గ్రామంలోని ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు కూడా తాత్కాలికంగా లైట్లు ఏర్పాటు చేసేవారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇట్టి ఇబ్బంది ఉన్నదని ,ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు ,ప్రజలు సామాజిక సేవకుడు బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి వద్దకు వెళ్లి పరిస్థితిని వివరించగా, సానుకూలంగా స్పందించి విద్యుత్ పరికరాలు కొనుగోలు చేసి , బహుకరించాడు.కాలనీ ప్రజల ఎన్నో సంవత్సరాల కల నెరవేర్చిన దాత చైతన్య ,వెంటనే స్పందించి పెద్ద మనసుతో పూర్తిస్థాయి పోల్స్, వైరింగ్ అయ్యేంతవరకు ఐరన్ పోల్స్, లైట్స్, కరెంటు వైర్ అందిస్తానని ముందుకు వచ్చి అట్టి సామాగ్రిని నేడు గ్రామ పెద్దలు, ఫ్రెండ్స్ యువజన సభ్యుల ఆధ్వర్యంలో పోచమ్మ గుడి వద్ద గ్రామస్తులకు అందించడం జరిగింది అనంతరం గ్రామ పెద్ద బర్ల దేవదాసు మాట్లాడుతూ ఇట్టి విషయమై శాశ్వత పరిష్కార నిమిత్తం విద్యుత్ ఐరన్ పోల్స్, వైరు, ట్యూబ్ లైట్స్ అందించిన దాతకు అలాగే గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి తన వంతు సహాయంగా తప్పకుండా సహాయం చేసే వారిని ప్రజల సమస్యల్లో నోట్లో నాలుకలాగా ప్రజల పక్షాన ఉంటూ అనేక సామాజిక కార్యక్రమాలు సహాయాలు అందించిన కృష్ణ చైతన్య గారికి కాలనీ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాము భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసి గ్రామ ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్, గ్రామ పెద్ద బర్ల దేవదాస్, కన్నం ప్రభాకర్, నర్మెట సాంబయ్య సాదు నర్సింగ రావు,బొమ్మకంటి రాజు, ఆకులపెల్లి ఉప్పలయ్య,సాధు రాజు, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి అనిల్, ఉపాధ్యక్షుడు జంగిలి రాజేష్, బారెపాక నవీన్, లక్క విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మండలంలో

## పశు వైద్య శిబిరం..



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో 2.8. 2025 నుండి ఆగస్టు 8వ ,తేదీ వరకు పశువు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు, గొర్రెలకు నీలి నాలుక వ్యాధి టీకాలు వేయనున్నట్లు మర్రిగూడ మండల పశు వైద్య అధికారి డాక్టర్ పి .సురేందర్ తెలిపారు. ఇప్పటికే మండలంలో 6,070 గొర్రెలకు, పశువైద్య సిబ్బంది ఎల్లేష్ ,పసియుద్దీన్, శివ ఆధ్వర్యంలో టీకాలు ఇచ్చామని తెలిపారు.



## ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి

-ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు, బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## నర్సాపూర్ అర్బన్ పార్క్ ను సందర్శించిన కలెక్టర్ రాహుల్ రాజ్



ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు01// శుక్రవారం నర్సాపూర్ పట్టణ పరిధిలోని అర్బన్ పార్క్ ను కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు.అర్బన్ పార్క్ లో నిర్మిస్తున్న కాటేజీల ను అటవీ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ అర్బన్ పార్క్ సందర్శకుల సౌకర్యార్థం 42కాటేజీలు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.ప్రస్తుతం 22కాటేజీలు నిర్మాణం పూర్తి అయ్యాయని,వాటిని ఈ నెలాఖరు వరకు ముఖ్య అతిథులచే ప్రారంబింప చేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు.నర్సాపూర్ అర్బన్ పార్క్ పకృతి ప్రేమికుల ను ఆకట్టుకుంటుందని,అడవి అందాలు సందర్శకుల మదిని కట్టిపడేస్తుందన్నారు.ఎంతో మంది పకృతి ప్రేమికు లు,సందర్శకులు సెలవుదినాలలో అర్బన్ ఫారెస్ట్ పార్కును సందర్శించి,కుటుంబ సభ్యుల తో కలిసి ఆనందంగా గడపడానికి సందర్శకులకు సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.సందర్శకులు కుటుంబ సభ్యుల తో బస చేయడానికి కాటేజీ ల నిర్మాణం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అని ప్రజాభవన్ లో ఫిర్యాదు



హైదరాబాద్ ఆగస్టు 1 ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని శుక్రవారం హైదరాబాద్ ప్రజా భవన్ లో మాజీ మంత్రి చిన్నారెడ్డికి తెలంగాణ మలిదశ ఉద్యమకారులు టి యు.జేఏసీ నాయకులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఈతాప మల్లేశం గడ్డమీది పరశు రాములు మెమోరాండం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం అనేకమంది అమరులయ్యారని మరికొంతమంది కేసుల పాలయ్యారని వారిని గుర్తించడానికి వెంటనే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని వారు అన్నారు

శనివారం 02 ఆగస్ట్ 2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బిల్డింగ్ వర్కర్స్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సూరం పుల్లారావు ఓరుగంటి శ్రీను



బిల్డింగ్ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుతల నర్సింహారావు ప్రజా గొంతుక ఆగస్టు 1 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి:సంక్షేమ బోర్డు లో ఉన్న కానులను కార్మికుల కు పెంచి ఇవ్వాలని తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుతల నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని చౌటి గూడెం క్రాస్ రోడ్డు ఆవరణలో జరిగిన తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుతల నర్సింహారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి సంక్షేమ బోర్డు బెనిఫిట్స్ ను ఎత్తి వేసే కుట్ర జరుగుతోందని ఇటువంటి కుట్రలు తగదని హెచ్చరించారు.బిల్డింగ్ కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మండల కేంద్రము లో క్యాంపు నిర్వహించి బిల్డింగ్ వర్కర్స్ కి లేబర్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.మరణ బీమా 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ పెట్టుబడి దారి అనుకూల విధానాలను ఖండించాలని ప్రభుత్వల విధానాలు వెనక్కి తీసుకునేలా కార్మికులనూ ఐక్యంగా కార్మికులు ఉద్యామించాలని అన్నారు.ఆనంతరం నూతన మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం మండల అధ్యక్షులు గా సూరం పుల్లారావు,మండల ప్రధాన కార్యదర్శి గా ఓరుగంటి శ్రీను లు తిరిగి ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులు గా ఎస్కే మస్తాన్,కోశాధికారి గా మోట వెంకటేశ్వర్లు,సహయ కోశాధికారి గా హలవత్ శివ,ఉపాధ్యక్షులు గా నిమ్మల మధు,సంగు శ్రీను,సహాయ కార్యదర్శి గా కొడిమే వీరభద్రం,పోక్కిలి దానియేలు,మడివి మల్లేష్ లు ఎన్నికయ్యారు.వీరితో పాటు 14మందిని నూతన మండల కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యాక్ష కార్యదర్శులు సూరం పుల్లారావు,ఓరుగంటి శ్రీను,సంగు శ్రీను,బద్రు,మల్లేష్,సూరం రాములు,ఏసుపాక లక్ష్మీ నారాయణ,కీసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు. నాణ్యమైన కోడిగుడ్లను అందజేయాలి.జిల్లా కలెక్టర్.



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్. కామారెడ్డి జిల్లా పరిధిలోని ఆంగన్‌వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ సంస్థలు మరియు సంక్షేమ హాస్టళ్లకు 2025-26 సంవత్సరానికి అవసరమైన కోడి గుడ్ల సరఫరా కోసం నిర్వహించిన టెండర్ ప్రక్రియలో అర్హత పొందిన బిడ్డర్ల ఆర్థిక బిడ్లు ను తేదీ 01-08-2025 న ఉదయం 11:00 గంటలకు కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్, కామారెడ్డిలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కొనుగోలు కమిటీ. చైర్మన్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో, సభ్యుల సమక్షంలో, బిడ్డర్ల సమక్షంలో తెరవటం జరిగింది.ఈ సందర్భంగా కోడిగుడ్ల సరఫరాకు ఎంపికైన ఏజెన్సీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ప్రభుత్వ ఉద్దేశం మేరకు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో కోడిగుడ్ల సరఫరాకు ఎంపిక చేయడం జరిగిందని. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత బరువుతో కూడిన నాణ్యమైన కోడిగుడ్లని మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, డిఎస్సిడిఓ వెంకటేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ %ఄ% డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ అధికారి దయానంద్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సతీష్ యాదవ్, జిల్లా కొనుగోలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జనహిత పాదయాత్రకు బయలు దేరిన పాపన్నపేట కాంగ్రెస్ శ్రేణులు

ప్రజా గొంతుక (పాపన్నపేట ఆగస్టు1) టిపిసిసి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ చేపట్టిన జనహిత పాదయాత్ర శుక్రవారం ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని సంగుపేట గ్రామానికి చేరుకుంది. ఈ పాదయాత్రకు పాపన్నపేట మండల పరిధిలోని ఆయా గ్రామాల నుంచి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని మంజీరా గార్డెన్ వద్దకు చేరుకొని అక్కడినుంచి భారీ కాన్వాయ్ తో సంగుపేట గ్రామానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవిందు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లన్న గారి ప్రశాంత్ రెడ్డి, లింగంపేట నరేందర్ గౌడ్, కృస గల ప్రవీణ్ గౌడ్, పాపన్నపేట మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, పాపన్నపేట మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## మందకృష్ణమాదిగపిలుపుమేరకు, చలో మిర్యాలగూడ ఎమ్మార్పీఎస్

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రం నుండి మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చలో మిర్యాలగూడ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలేష్, మర్రిగూడ మండల వికలాంగుల పోరాట సమితి అధ్యక్షులు మేతరి రాములు ఆధ్వర్యంలో 30 మంది వికలాంగులను మిర్యాలగూడలో జరుగు ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ సదస్సుకు పిలుపు మేరకు మర్రిగూడ మండల వికలాంగులు పోరాట సమితి ప్రజలుహాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలేష్, మర్రిగూడ మండల వికలాంగుల పోరాట సమితి అధ్యక్షులు మేతరి రాములు, ఎడ్ల జంగయ్య ,మాతంగి ముత్తయ్య, నక్క లక్ష్మయ్య ,బొంత దశరథ, పోలే కావేరి, సిహెచ్ .సత్తయ్య, పి .అంజనేయులు, మహేష్ , కాటగోనినరేష్, నగేష్, ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పాల్వాయి గ్రామ మాల మహానాడు అధ్యక్షుడిగా ఏడుకొండలు

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు మండలం లోని పాల్వాయి గ్రామం లో మాల మహానాడు గ్రామ కమిటీ అధ్యక్షులు గా కోలుకులపల్లి ఏడుకొండలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆ సంఘం నియోజకవర్గం ఉపాధ్యక్షులు మర్రి వెంకన్న మండల అధ్యక్షులు ప్రభాకర్ కార్యదర్శి జగన్ యూత్ అధ్యక్షులు రజనీకాంత్ ఆధ్వర్యంలో కమిటీ ని ఎన్నుకున్నారు గ్రామ అధ్యక్షులు గా ఏడుకొండలు ఉపాధ్యక్షలుగా ఎర్ర వినయ్ ప్రధాన కార్యదర్శి గా నారిమల్ల యాదగిరి గౌరవ ఉపాధ్యక్షులు గా భూతం యాదగిరి లను ఎన్నుకున్నారు ఈకార్యక్రమంలో శేఖర్ వినోద్ ఆంజనేయులు నగేష్ వెంకటయ్య దశరత వెంకటేశ్వర్లు అశోక్ రవి రమేష్ శ్రీనయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు



## తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 01: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో మొదటిరోజు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా శివంపేట అంగన్వాడి కేంద్రం 2 లో సూపర్వైజర్ సంతోష మాట్లాడుతూ ప్రతి గర్భిణీ కి పుట్టబోయే బిడ్డ కోసం తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియపరచడం జరిగింది మరియు ప్రతి బిడ్డకు పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని అదనపు పోతపాలు పట్టవద్దని తెలిపారు అనంతరం బాలింత గృహ సందర్శన చేసి బాలింత జాగ్రత్తలు మరియు పిల్లల సంరక్షణ ఏ విధంగా చేసుకోవాలో తెలియవ పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట పంచాయతీ కార్యదర్శి మరియు ఆశ అంగన్వాడీ టీచర్, తల్లులు పిల్లలు పాల్గొన్నారు



## ఆర్థిక సహాయం అందజేసిన చింతల వెంకటరామిరెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 01:మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన బ్యాగరి బాల్ నర్సయ్య శుక్రవారం రోజు ఉదయం మరణించడం జరిగింది.గ్రామస్తుల ద్వారా మన ప్రియతమ నాయకుడు శివంపేట మండల ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అన్నగారికి గ్రామస్తులు చెప్పడం జరిగింది. వారి కుటుంబానికి తన సొంత డబ్బులు అక్షరాల 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుల్ల సత్యం, బ్యాగరి నవీన్, సివిఆర్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## మర్రిగూడ మండల కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల పనుల పురోగతి నీ ,

పరిశీలించిన మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.... (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడమండలంలోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కస్తూర్బా గాంధీ పాఠశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ క్లాస్ రూమ్స్ లో, బాత్రూమ్స్, ప్రహరీ గోడ నిర్మాణ పనులను కస్తూర్బా పాఠశాల ప్రాజెక్టు ఏ ఈ శివాజీ,మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు 46 బాత్రూమ్స్, 9 క్లాస్ రూమ్స్, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, ఆడుకునేందుకు క్రీడా స్థలాని సిద్ధం చేస్తున్నామని వివరించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ నీటిని కిచెన్ లోనికి విద్యార్థులకు త్రాగడానికి ఫిల్టర్ను అందించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు అన్ని సమస్యలు పరిష్కరిస్తామని మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులతో పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్నమనేని రవీంద్ర రావు, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ ,మునుగోడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బన బోయిన రామ్ యాదవ్, మునుగోడు యూత్ ఉపాధ్యక్షులు ఉడుతలలవ కుమార్, మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, జంగిలి రవి, మాజీ ఎంపీటీసీలు శ్రీశైలం, వెంకటంపేట బాలయ్య, మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్,మార్నేని లుర్దయ్య, ఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, అయితే పాక జంగయ్య, మేతరి శంకర్, కే నరేందర్ రెడ్డి, ఏ సత్తిరెడ్డి,బిక్షమాచారి ,వి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 02 ఆగస్ట్ 2025




# మాచారెడ్డిమండల సిపిఐ సమావేశం.

ప్రజాగొంతుక. మాచారెడ్డి. ప్రతినిధి. 01.08.25. కామారెడ్డి జిల్లా. మాచారెడ్డి మండలం భారత కమ్యూనిస్టు పార్టీ .సిపిఐ మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సబ్ అధ్యక్షతనగా ఎం.దేవయ్య వహించగా. సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్ సిపిఐ సహాయ కార్యదర్శి పి బాలరాజ్ హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వము 12 సంవత్సరాలుగా పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు దగ్గరవుతున్న ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందని వారన్నారు కేంద్ర ప్రభుత్వము నల్ల చట్టాలతో స్వామినాథ కమిటీని కూడా సిఫార్సును అమలు చేయకుండా 44 చట్టాలను నాలుగు చట్టాలు కుదింపజేయడం దాంట్లో వ్యవసారంగాన్ని చేర్చడం కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయంగాను అప్పజెప్పడానికి ముందడుగు వేస్తుందని వారన్నారు ఇప్పటికైనా మాచరెడ్డి మండలం కేంద్రంలో రైతులు కార్మికులు నిరుపేదలు ఉన్నటువంటి మండలాన్ని రైతులు సాగు చేసుకుంటున్నా అడవు భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని తప్పుడు పద్దదాని సరి చేసి ఇవ్వాలని అట్లాగే నిరుపేదలకు భూమి ఇందిరమ్మ ఇండ్లు భూమి కలిగిన వారికి ఐదు లక్షల రూపాయలు షాదీముఖ ముబారక్ కళ్యాణ లక్ష్మి రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వాలని కానీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను గత పది సంవత్సరాలుగా నిరుపేదలకు ఎలాంటి పథకాలు ఇవ్వకుండా గత ప్రభుత్వము కేవలం వారి కార్యకర్తలకే ఇవ్వడం జరిగిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము ప్రజల సంక్షేమ ధ్యేయంగా అందరికీ అందేలాగా చూడాలని వారన్నారు అదేవిధంగా ఈనెల 6 ఆరో తేదీ కామారెడ్డి మున్నూరు కాపు సంఘం లో సిపిఐ జిల్లా 3 వ. జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నందున ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూ నంనేని సాంబశివరావు గారు. కొత్తగూడెం ఎమ్మెల్యే మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కామారెడ్డి జిల్లా ఇన్చార్జి పశ్య పద్మ గారు. సిపిఐ కామారెడ్డి సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది. వి ఎల్ నరసింహారెడ్డి గారు హాజరవుతారు కావున మండల సంబంధించిన సిపిఐ మరియు ప్రజా సంఘాల కార్మిక సంఘాల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. బాలరాజ్ సిపిఐ మండల కార్యదర్శి ఎం దేవయ్య బి గంగాధర్ ఏ. భూమయ్య దేవరాజు ఎం రమేష్ అహ్మద్ ఖాన్ ఎల్లయ్య జి కృష్ణ కే మల్లేష్. సిపిఐ మార్చి రెడ్డి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు

# కామారెడ్డి ఏరియా ఆసుపత్రి ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్. కామారెడ్డి 01 ఆగస్టు 2025. 40 సంవత్సరాల వయసు పైబడిన వారందరూ క్రమం తప్పకుండా సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ జిల్లా ప్రజలకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించారు. ముందుగా సదరం బిల్డింగ్ ను సందర్శించి ఈ బిల్డింగ్ రిపేరింగ్ పనులు పరిశీలించి సౌకర్యవంతంగా ఉండేలా మరియు సుందరంగా కనబడేలా మరమ్మతులు చేయించాలని, అదేవిధంగా సదరం వైద్య పరీక్షలకు అవసరమైన వైద్య పరికరాలు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్ తదితర అన్ని సమకూర్చుకోవాలని ఆస్పత్రి సూపరింటిండెంట్




సూచించారు.మున్సిపల్ కమిషనర్ మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు వైద్య పరీక్షల నిమిత్తం నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంను సందర్శించి శిబిరంలో మహిళకు అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించడం జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి అందరూ కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని చూచించారు. ఇట్టి ఆరోగ్య శిబిరంలో 86 మంది మహిళలకు వైద్య మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధ్య వయసులో అనేక కారణాల వలన మనుషులకు కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంటదని అలాంటి వ్యాధులను ముందే గుర్తించి చికిత్స చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు కాబట్టి 40 సంవత్సరాలు పైబడిన వారు అందరూ తప్పనిసరిగా సాధారణ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ , జనరల్ సర్జన్( శస్త్ర చికిత్సా నిపుణులు), ఆర్థోపెడిక్ ( ఎముకల వైద్య నిపుణులు ), ఆప్తాల్మిక్ ( కంటి వైద్య నిపుణులు),ఈ.ఎన్. టి.(చెవి,ముక్కు గొంతు వైద్య నిపుణులు) గైనిక్ విభాగము ( స్త్రీ వైద్య నిపుణులు ) తదితర విభాగాల వైద్య నిపుణులు ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. మరియు చికిత్సలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్, అడిషనల్ డి.ఎం.ఈ. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి మరియు ఆర్ .ఎం. ఓ. లు , వైద్యులు , నర్సింగ్ సూపరింటెండెంట్ , నర్సింగ్ సిబ్బంది , ఇతర సిబ్బంది పాల్గోన్నారు..

# తల్లిపాల వారోత్సవాలు


ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 1/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ రామవరం వారి ఆధ్వర్యంలో నాగయ్య గడ్డలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ. రాము ప్రజలను పరీక్షించి, అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేయించి మందులు అందజేశారు. ఈ శిబిరానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ (చైల్డ్) డాక్టర్



తేజశ్రీ, సి.హెచ్.ఓ నాగభూషణం హాజరయ్యారు. తేజశ్రీ శిబిరానికి వచ్చిన మహిళలతో మాట్లాడుతూ ఈ నెల (ఆగస్టు 1 నుండి 7 వరకు) తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. పిల్లలకు ఏ విధంగా, ఎంత కాలం తల్లిపాలు ఇవ్వాలి, దాని వల్ల పిల్లలకు కలిగే లాభాలు వంటి విషయాలను వారికి వివరించారు.అనంతరం, డాక్టర్ తేజశ్రీ రామవరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ పిల్లల తల్లులతో మాట్లాడి, ఆసుపత్రిలోని సిబ్బందితో సంభాషించారు. ఫార్మసి, వ్యాక్సిన్ల నిల్వ, ల్యాబ్ వంటి వాటిని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ మేనేజర్ వి.శ్రీనివాసరావు, నర్సింగ్ ఆఫీసర్ బి.శంకరమ్మ, స్టాఫ్ నర్స్ బి.రాజేశ్వరి, ఫార్మసిస్ట్ బి.దిలీప్, ల్యాబ్ టెక్నీషియన్ ఎం.స్పందన, ఏఎన్ఎంలు బి.తార, పి.శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు రాజమణి, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరంలాంటిది

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు 01//ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం నర్సాపూర్ పట్టణానికి చెందిన నంబి మురళి ధర్ కి ప్రభుత్వం నుండి మంజూరైన 60000వేల చెక్కును, హత్నూర మండలం పన్యాల గ్రామానికి



చెందిన నరేందర్ కు 15000వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సునీతా రెడ్డి లబ్ధి దారుల కుటుంబ సభ్యుల కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి నిరుపేదలకు వరం లాంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నయీముద్దీన్, సత్యం గౌడ్,సూరారం నర్సింలు, వినయ్,నియోజకవర్గ స్తాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోస్టర్ పాయింట్ కేటాయింపుల్లో వర్గీకరణ మాలకు తీరని అన్యాయం

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిది హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు.మాల సంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య, కన్వీనర్ సర్వయ్య, హైదరాబాద్



చైర్మన్ రాజు ఉస్తాద్, కో - చైర్మన్ లులి కరణం కిషన్,బూర్గుల వెంకటేశ్వర్లు, మన్నె శ్రీధర్ రావు, మంచాల లింగ స్వామి ఆవుల సుదీర్, గుడిమల్ల వినోద్, కె.రాజేష్, కె . వినయ్ కుమార్,మన్నె శ్రీ రంగా, పుణ్య భాను,బైండ్ల శ్రీనివాస్ శ్రీమతి అంజలి కుమారి, శ్రీమతి లలిత, శ్రీమతి మంగ రాజ్యాంగానికి విరుద్ధంగా సుప్రీం కోర్టు గత ఆగష్టు ఒకటిన దళితుల, గిరిజనులను ఆర్థిక వెనుకబాటు తనంగా రాష్ట్రాలు విభజించ వచ్చు అని తీర్పు ఇచ్చినందున, దానిని ఆధారంగా చేసుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగమేఘాలపై ఎస్సీ వర్గీకరణ చేస్తానని జస్టిస్ షమీమ్ అక్తర్ ఒక్కరినే కమీషన్ చైర్మన్ గా నియమించగా కనీసం వారు సుప్రీం కోర్టు ఇచ్చిన గైడ్ లైన్స్ పాటించకుండా 2011 జనాభా లెక్కలు తీసుకోవటం తో పాటు సరైన ఎంపరికల్ డేటా లేకుండా ఎస్సీ లను మూడు గ్రూప్ లు గా విభజించటం తో పాటు గ్రూప్ 3 లో ఉన్న మాలలను 5% రిజర్వేషన్ కు పరిమితం చేయడంతో పాటు ఈ 5% రిజర్వేషన్ కూడా మాలల కు దక్కకుండా కుట్రపూరితంగా రోస్టర్ పాయింట్లు కేటాయించి మాలల గొంతు కోసారని వారన్నారుతక్షణమే రోస్టర్ పాయింట్లు సవరించి మాలల కు న్యాయం చేయాలని చెన్నయ్య డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మాల సంఘాల నేతలు ఎం శ్రీకాంత్, బూరుగు రమేష్, విశాల్,ఎల్లాస్వామి, తదితరులు పాల్గొన్నారు

# రెండవ రోజుజనహితపాదయాత్రలో పాల్గొన్న కేఎల్ఆర్ , డిబిఆర్బి

మహేశ్వరం నియోజకవర్గం:- ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) తెలంగాణ రాష్ట్రంలో పరిగి నియోజకవర్గంలో జనహిత.పాదయాత్ర..శ్రమదానం...!! కార్యక్రమాన్ని ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌బి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌బి నేతృత్వంలో రెండవ రోజు జరుగుతున్న కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్



బాబుసారథ్యంలో మహేశ్వరం నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలతో భారీ ఎత్తున బయలుదేరిన మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కిచెన్నగారి లక్ష్మారెడ్డి , టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి , శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని, మార్కెట్ కమిటీ, దేవాలయాల చైర్మన్స్, డైరెక్టర్లు మండల, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, విద్యార్థి సంఘ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ సంతోషి మాత ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు

ప్రజా గొంతుక న్యూస్, (ఆగష్టు 01)సూర్యాపేట: శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు



ఇ రువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామునే శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సంతోషిమాత ఉద్యాపన వ్రతం నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం పోశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని చీరలు రవికలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారినీ ప్రత్యేక ఊయలలో పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం వేళ వైభవలక్ష్మి వ్రత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్ , నరేంద్రుని విద్యాసాగర్ రావు,బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, సోమ శ్రీశైలం బేలిదే అశోక్ ,పబ్బాప్రకాశరావు , తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మణపల్లి బాల చంద్రుడు, బ్రాహ్మణపల్లి శివప్రసాద్ , దేవర శెట్టి సోమయ్య, నూకా రవి శంకర్, బ్రాహ్మణపల్లి నాగమణి,కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ, పాటి వనజ, నూక భవాని రాణి,తరంగిణి,శివ పార్వతి దేవాలయ అర్చకులు బట్టార వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

# భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు వాస్కుల సుధాకర్ వినతిపత్రం

ప్రజా గొంతుక ఆగస్టు ఒకటి డివిజన్ రిపోర్టర్ సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్లగొండ భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో దేవరకొండలో 20 వార్డులలో అద్వానంగా ఉన్న రోడ్ల గురించి మరియు పారిశుద్ధ్య లోపం గురించి మున్సిపల్ కమిషనర్ మున్సిపాలిటీ కార్యాలయంలో వినతి



పత్రం ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ ఓవిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు నేతాల వెంకటేష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉండాల అంజయ్య సముద్రాల సహదేవులు కుంభంతిరుపతి గౌడ్ కాసుల శంకరయ్య పొలగోని గణేష్ గౌడ్ చిత్రియాల నాగేంద్ర పున్నవెంకటేశ్వర్లు సంపంగి సైదులు చిత్రం ఉదయ్ గుండాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రోస్టర్ విధానంతో మాలలకు తీరని అన్యాయం.తోటమల్ల రమణమూర్తి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మాల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మార్చే ఏకపక్ష రోస్టర్ 99 జీవోను వెంటనే రద్దు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలుపుతూ గత సంవత్సరం 2024లో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడం, తదనంతరం రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేసి మాలల ఉనికే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి వచ్చేలా విడుదల చేసిన ఏకపక్ష రోస్టర్ 99 జీవో ను రద్దు చేయాలంటూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆగస్టు 1న సామాజిక విద్రోహ దినంగా పాటించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో మాల మహానాడు చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు అధ్యక్షతన మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రోస్టర్ 99 జీవో వల్ల మాల జాతి నిర్వీర్యమే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల జీవితాలు భవిష్యత్తు అంధకారంగా మార్చే ఏకపక్ష రోస్టర్ 99 జీవోని వెంటనే రద్దు చేయాలని, ఎస్సీ 3 క్యాటగిరి రోస్టర్ పాయింట్లను తగ్గించాలని, తక్షణమే ఉద్యోగ ప్రమోషన్లు ఆపాలని, మెడికల్ సీట్లు,ఇంజనీరింగ్ సీట్లలో రోస్టర్ విధానాన్ని ఆపి 99 జీవోని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏకపక్షంగా మాలల ఉనికి లేకుండా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టారు.వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరా ఆలోచన చేసి 99 జీవో ను రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సీనియర్ నాయకులు తడికల లాలయ్య,రిటైర్డ్ ఉపాధ్యాయులు కొంగూరు నరసింహారావు,దొడ్డా ప్రభుదాస్, మండల గౌరవాధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్, నియోజకవర్గ నాయకులు తోటమల్ల విజయ రావు,రుంజా సుమన్,రుంజా రాజా,పాగా రాంప్రసాద్, సోషల్ మీడియా జిల్లా ఇన్ చార్జ్ బోళ్ల వినోద్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ నిట్ట అబ్బులు,నాయకులు తోటమల్ల కృష్ణారావు,కొంగూరు సత్యనారాయణ,జెట్టి వెంకటేశ్వర్లు, తోకల లక్ష్మణరావు,మాదరి శ్యామ్, శెట్టిపల్లి గణేష్,మంచాల బాలు తదితరులు పాల్గొన్నారు.

# మా పార్టీ అధికారంలోకి వస్తే ఈత వాగు పై బ్రిడ్జి కట్టిఇస్తా.రేగా



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఎమ్మెల్యే రేగా కాంతారావు గొంపల్లి గ్రామాన్ని సందర్శించినపుడు ఈత వాగును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు గొంపల్లి లింగాపురం కొత్తపల్లి గ్రామల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఈ వాగు వలన 5 గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.వర్షా కాలం వస్తే వాగు వలన రాకపోకలు నిలిచిపోతున్నాయి గోదావరి వరదలు వచ్చినప్పుడు ఈ గ్రామల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేటప్పుడు పడవలు వేసి తరలించవలసి వస్తుంది. గత 20 సంవత్సరాల నుండి ఈ ప్రాంత ప్రజలు రోడ్డు లేక బ్రిడ్జి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని తెలియజేయడం జరిగింది. రేగా కాంతారావు వెంటనే స్పందించి ఈ సమస్య ఇంత వరకు నా దృష్టికి రాలేదు ఈసారి మన ప్రభుత్వం రాగానే మీ తరుపున నేను ఈ బ్రిడ్జి కట్టిఇస్తాను.చర్లలో మొదటి అభివృద్ధి కార్యక్రమం దీనితోనే ప్రారంభిస్తా అని హామీ ఇచ్చారు.ఈ సారి మండలం కమిటీ కూడా భాధ్యత తీసుకోవాలిని తెలియజేసారు. దీనితో కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేశారు చాలా మంది 9 సంవత్సరాల పరిపాలనలో ఎందుకు చేయలేదని కూడ అడుగుతారు. అయినా సరే మండల ప్రజలకు హామీ ఇస్తున్నా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మానెం రామకృష్ణ. కో కన్వీనర్ ఐనవోలు పవన్ సోయం రాజారావు సీనియర్ నాయకులు పోలిన రాములు సయ్యద్ అజీజ్ యూత్ నాయకులు కాకి అనిల్ ఎస్టి సెల్ అధ్యక్షుడు కార్యదర్శి తుర్రం రవి కారం కన్నారావ్.బిసి సెల్ అధ్యక్షుడు గోరంట్ల వెంకటేశ్వరావు. కార్యదర్శి కేప గణేష్.ఎస్సీఅధ్యక్షుడు కొంబత్తి రాము.బట్టా విజయ్.సంతపూరిసతీష్ చందు.రాట్నాల శ్రీరామ్మూర్తి.తడికల బుల్లేబ్బాయి.ఎన్నమూరి సృజన్ గాదంశెట్టి కిషోర్.మైపవెంకటేశ్వర్లు. కుక్కడపు సాయి.తోటపల్లి మాధవరావు. కట్టం కన్నారావు.బ్రహ్మానాయుడు. మెంతుల నాగరాజు.బంటు వెంకటేశ్వరావు. నవీన్.యూదవ్ శ్రీను. మేడబత్తిని గోవర్ధన్ అనేక ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆపన్న హస్తం.

కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు "ఎన్.ఆర్.ఐ" ఇప్ప నిషికాంత్ రెడ్డి.మద్దూరు::(ప్రజాగొంతుక,ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:01: సిద్దిపేట జిల్లా, మద్దూరు



మండలం, వల్లంపట్ల గ్రామానికి చెందిన బొడ్డు జ్యోతి గురువారం రోజు అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మర్మాముల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఎన్.ఆర్.ఐ "ఇప్ప నిషికాంత్ రెడ్డి". జనగామ డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం, మృతి చెందిన బొడ్డు జ్యోతి కుటుంబాన్ని పరామర్శించి, వారికి (5000 ఐదువేల రూపాయలను) ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. భవిష్యత్తులో వారి కుటుంబానికి ఆపదలో అండగా కాంగ్రెస్ కుటుంబం అన్ని విధాలుగా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి గుండెగోని లలిత మల్లేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల బీసీ సెల్ అధ్యక్షుడు సుందరగిరి సత్యనారాయణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల ప్రకాష్, మండల పార్టీ సీనియర్ నాయకులు వేచరేని కనకయ్య, వల్లంపట్ల గ్రామ వాస్తవ్యులు అయిన వంగపల్లి యాదగిరి, ఆలేటి లింగం, నల్లగొప్పుల రాజు, మేడిచెలిమి కురుపయ్య, చింతల మల్లారెడ్డి, అజిత్, పోగుల హరీష్, బొడ్డు బాబు, అల్ల పరిపూర్ణం, మీస మల్లయ్య మరియు ఇతర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం



ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్, ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన నియమాకాలు చేపట్టేందుకు గాను అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా కె. విజయ్ కుమార్ ప్రత్యేక ప్రకటన ద్వారా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం 2025-26 విద్యాసంవత్సరానికి గాను కళాశాలలో ఖాళీగా ఉన్న వాణిజ్య శాస్త్రం, (01), గణిత శాస్త్రం (01), పోస్టులకు సంబంధించి అతిథి అధ్యాపకుల నియామకాలు 5-8-2025 నాడు ఉ.10.30 గంటల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ నందు డెమో, ఇంటర్వ్యూ పద్ధతి ద్వారా చేపట్టనున్నట్లు తెలియజేశారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టు పీజీలో 55 శాతం మార్కులు, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు 50% మార్కులు కలిగి ఉండాలని, నెట్/సెట్/ పిహెచ్డి అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. బోధన అనుభవానికి (సరైన ధృవపత్రాలు గలవారికి) ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 4-8-2025 సాయంత్రం నాలుగు గంటల లోపు తమ పూర్తి బయోడేటాతో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ జత చేసిన అప్లికేషన్ ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ కార్యాలయంలో సమర్పించగలరు.



# దేవరకొండ బాధ్యతలు చేపట్టిన సీఐ పి వెంకటరెడ్డి


ప్రజా గొంతుక ఆగస్టు ఒకటి డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ భారతీయ జనతా పార్టీ దేవరకొండ మున్సిపాలిటీ అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో దేవరకొండ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్ యాదవ్ , పట్టణ ప్రధాన కార్యదర్శిలు సముద్రాల సహాదేవ్, చిత్రియాల నాగేంద్ర, కోశాధికారి నీల సుమన్, ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్ నేతాల వెంకటేష్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి జెల్లా గీత రాణి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పబ్బు సైదులు, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర బిక్షపతి, అర్థం రమేష్, పోలగోని గణేష్, అప్పు అజయ్ ,మాతంగి ప్రేమ్,సంపంగి సైదులు, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## జయహో సిందూర్ జయహో భారత్ కార్యక్రమం

# దేశభక్తితో రగిలించిన వేడుక



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- పాకిస్తాన్ ముష్కరులను మట్టికరిపించిన ఆపరేషన్ సిందూర్ విజయానికి జేజేలు పలుకుతూ, అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో "జయహో సిందూర్ %-% జయహో భారత్" పేరిట దేశభక్తి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండికారి బాలాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, రాజపుత్ర సునీతబాయి అధ్యక్షతన నిర్వహణ చేపట్టారు. ప్రత్యేక ఆకర్షణగా మహిళలు పెద్దగా నుదుటిన బొట్టు వేసుకొని, మధ్యలో భారతదేశ చిత్రపటాన్ని అలంకరించుకుని, చేతుల్లో త్రిరంగ పతాకాలను పట్టుకొని దేశభక్తిని చాటారు. వందలాదిమంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేడుక దేశభక్తితో మార్మోగిపోయింది. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఘటనకు నివాళులు అర్పించగా, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత సైన్యం ప్రదర్శించిన ధైర్య సాహసాలు గురించి ప్రసంగించారు. "భారత జవానులు పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెప్పారు" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భారత మాత చిత్రపటానికి పూజలు నిర్వహించి, అందరూ రెండు చేతులు జోడించి దేశ మాతకు నమస్కారం చేశారు. "భారతమాతాకీ జై" అనే నినాదాలతో వాతావరణం దేశభక్తితో గర్జించిపోయింది. ఈ కార్యక్రమంలో ఓబులశెట్టి హేమలత, సంగీతాబాయి, దాసపత్రి శకుంతల, వడిత్యవత్ మంగమ్మ, శివ్వా కృష్ణవేణి, మండికారి లక్ష్మీబాయి, బీసం అశ్విని, సీతమ్మ, కవిత, శైలజ, ప్రతిమ, పద్మ బాయి, బట్టి జ్యోతి, ఎగ్గడి గీతా, స్వప్న, సరిత, రాజపుత్ర పద్మ, బాలకిషన్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవలు,

వార్షికోత్సవాల్లో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్. ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిషోర్ పటాన్చెరు ఆగస్టు 01, పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీ లో గల శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, సమాజంలో శాంతి, శ్రేయస్సు, మరియు ప్రజల సంక్షేమానికి ఇలాంటి దేవాలయాలు స్ఫూర్తిగా నిలుస్తాయి. అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.

# రత్నాకర్ జయంతి సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లోఅన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో గంపలగూడెం మండలం తునిపాడు గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు రంగి శెట్టి రత్నాకర్ జయంతి సందర్భంగా చిన్ననాటి స్నేహితుడు రామిశెట్టి ప్రదీప్ కి సహకారంతో ఈరోజు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి అనాధలకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి వాల్మీకి భోజనం అందజేసిన ప్రదీప్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ సేవ ఫౌండేషన్ 9963115303 నిస్సి



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 02 ఆగస్ట్ 2025



# రోడ్లపై చెత్త వేస్తే.. భారీ జరిమానా.

పరిసరాల పరిశుభ్రతలో ప్రజల సహకరించాలని విజ్ఞప్తి చేసిన తుంగతుర్తి రవి మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి



పీర్జాదిగూడ, మీరు రోడ్ల పైన,ఇంటి పరిసరాల్లో చెత్త వేస్తున్నారా? తస్మాత్ జాగ్రత్త! మున్సిపాలిటీ మూడో నేత్రం మిమ్మల్ని గమనిస్తుంది.దాంతో తప్పదు మీకు భారీ జరిమానా. ప్రభుత్వాలు,అధికారులు పరిసరాల పరిశుభ్రత పైన ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రతిరోజు చెత్తను సేకరించడానికి స్వచ్ఛ ఆటోలు ఏర్పాటు చేసిన కొందరు రోడ్ల పైన,కాలనీలలో కాళీ జాగాల్లో ఇష్టానుసారంగా చెత్తను పడేస్తుంటారు.దీంతో దోమలు విజృంభించి డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్,వంటి అనేక రోగాలకు దారితీస్తుంది.ఇలాంటి పరిస్థితులను అరికట్టేందుకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్లపై చెత్త వేసిన వారికి నిర్దాక్షిణ్యంగా జరిమానా విధిస్తున్నారు.ఈ సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి స్పందిస్తూ రోడ్లపై విచ్చలవిడిగా చెత్త వేస్తున్న వారికి ఫైన్ విధిస్తూ మున్సిపల్ అధికారులు చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమం అభినందనీయమని,స్వచ్ఛ పీర్జాదిగూడ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని, ఇంటి నుండి వెలువడే చెత్తను ప్రతి ఒక్కరూ విధిగా మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు మాత్రమే వేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా మున్సిపల్ అధికారులు కూడా ప్రజలలో మరింత అవగాహన కల్పించి,రోడ్ల పైన చెత్త వేయకుండా మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# బీసీ కమ్యూనిటీ కాంప్లెక్స్ ని నిర్మించండి.. ఆకుల శ్రీ వాణి

సరూర్ నగర్ మాజీ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి హెచ్ఎండిఏ కమిషనర్ స్వరూప్ రాజ్ కి వినతి పత్రం అందజేసిన శ్రీవాణి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ మాజీ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ బీసీ సామాజిక ఆర్థిక అభివృద్ధికి సరూర్నగర్లో కొత్తపేట ఓల్డ్ కోర్టు స్థలం వద్ద బీసీ కమ్యూనిటీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించాలని.. హెచ్ఎండిఏ కమిషనర్ స్వరూప్ రాజ్ కి వినతి పత్రం అందించి బీసీ సోదరులకు స్వయం ఉపాధికి మార్గం చూపాలని ఆకుల శ్రీవాణి కోరడం జరిగింది

# ఘనంగాలక్ష కుంకుమార్చన

సౌభాగ్యలక్ష్మీ రావమ్మా ప్రజా గొంతుక న్యూస్, (ఆగష్టు 01)సూర్యాపేట:జిల్లా



కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం శ్రావణమాస శోభతో పులకించింది. శ్రావణమాసంలో రెండవ శుక్రవారం రోజున తెల్లవారుజామున లక్ష్మీ అమ్మవారికి విశేష తిరుమంజనం స్నపనములు నిర్వహించి పట్టు వస్త్రములతో అలంకరించి అమ్మవారిని సహస్రనామాలతో లక్ష కుంకుమార్చన ఘనంగా నిర్వహించి సౌభాగ్య లక్ష్మీ రావమ్మా.... అంటూ మంగళహారతులు పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు అమ్మవారి వైభవాన్ని భక్తులకు తెలుపుతూ ఈ శ్రావణ మాసంలో లక్ష్మీ అమ్మవారిని ఆరాధించి, అర్చించిన వారికి సకల సౌభాగ్యములు అష్ట ఐశ్వర్యములు కలుగుతాయని తెలిపారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదం అందజేశారు.పవిత్రోత్సవములకు అంకురార్పణశ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం నిర్వహించే పవిత్రోత్సవ కార్యక్రమాలకు శనివారం సాయంత్రం అంకురార్పణ చేశారు. మూడు రోజులపాటు పవిత్రోత్సవములు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

# ఎం.జె.పి.టి.బిసి కొత్తగూడెం పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎం.జె.పి.టి.బిసి గురుకుల



పాఠశాలల అధ్వర్యంలో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ కింద ఎంట్రన్స్ పరీక్షలోఎం.జె.పి.టి.బిసి కొత్తగూడెం పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు డి.సుచిత్, కార్తిక్స్,వి.వంశీ ఎం.అరవింద్ అర్హత సాధించి అనంతారం,నగిరి నందు సీటు పొందడం జరిగింది.ఈ సీటును సాధించడం పట్ల విద్యార్థులను ప్రిన్సిపాల్ రామ్ సింగ్ మేడం,మరియు ఏటీపీ ఫిరోజ్ సుల్తానా.ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు.

# బాక్సింగ్ పోటీల్లో స్వర్ణం స్వర్ణ పథక

అభినందనలు తెలిపిన స్కూల్ ప్రిన్సిపాల్ ప్రజా గొంతుక న్యూస్ జూలై 30/ భద్రాద్రి కొత్తగూడెం



జిల్లాస్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో చుంచుపల్లి మండలం, ధన్‌బాద్ గ్రామపంచాయతీలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థి ఎస్.కె.అరహన్ అలీ స్వర్ణ పతకం సాధించి పాఠశాలకు కీర్తిని తెచ్చారు.ప్రగతి మైదాన్, కొత్తగూడెంలో జూలై 30న జరిగిన ఈ పోటీల్లో 9వ తరగతి చదువుతున్న అరహన్ అలీ, సబ్ జూనియర్ బాయ్స్ అండర్ 15 విభాగంలో తన అద్భుతమైన ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్.కె.అరహన్ అలీని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయి పోటీల్లో కూడా మరెన్నో పతకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అరహన్ అలీ విజయం పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# కమాన్ పూర్ మండలం లోని ఓ ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



భారత విధ్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో కమాన్పూర్ మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ లు మాట్లాడుతూ,,కమాన్పూర్ మండలంలోని లిటిల్ మోడల్ స్కూల్ పాఠశాల నిర్మాణ పనులు పూర్తికాకుండానే విద్యాబోధన నిర్వహిస్తున్నారు. దీనివల్ల చదువుకునే విద్యార్థులకు ఈ వర్షాకాల నేపథ్యంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అంతేకాకుండా ఎడతెరిగని వర్షాలు పడితే ఇప్పుడే నిర్మిస్తున్నటువంటి భవన తరగతి గదులు కూలిపోయే అవకాశం ఉంది దాంతో విద్యార్థులు సతమాతమయ్యే పరిస్థితులు ఏర్పడతాయి కావున యొక్క లిటిల్ మోడల్ స్కూల్ ప్రైవేట్ పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అనేకమైనటువంటి ఉద్యమ కార్యక్రమాలకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చించారు.

# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర.

తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో,స్వాగతం పలికిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 01:





మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి గారు.శివంపేట్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,అందోల్ నియోజకవర్గగా జనహిత పాదయాత్ర కు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి గౌరవనీయులు శ్రీమతి శ్రీ మీనాక్షి నటరాజన్ మరియు టిపిసిసి తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ గౌడ్ గారికి స్వాగతం పలికిన ప్రజా నాయకులు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. అలాగే తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజా నరసింహ మంత్రివర్యులు గడ్డం వివేక్, అందోల్ నియోజకవర్గం సంగుపేట నుండి జోగిపేట వరకు పాదయాత్ర కార్యక్రమానికి శివంపేట మండల నాయకులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ముక్తా బాయ్, బీసీ సెల్ అధ్యక్షుడు అశోక్ గౌడ్,నరేష్ కుమ్మరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


# మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్,

సత్ఫలితాలు ఇస్తున్న మహోత్తరమైన కార్యక్రమం,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రాపురం ఆగస్టు 01,







రామచంద్రపురం డివిజన్లో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్ అనే మహోత్తర కార్యక్రమంలో భాగంగా ఈరోజు డివిజన్ లో ఉన్న కనుకుంటలో ఉదయం 06:00 గంటలకు జీహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ సురేష్,ఎఎంఓహెచ్ విజయ్ మోహన్,ఎస్ఎస్ కేశవులు,జవాన్ పవన్,ఎస్ఆర్పి మల్లికార్జున్,రాంకీ ఇంచార్జ్ విజయభాస్కర్ రెడ్డి,టౌన్ ప్లానింగ్ ఎసిపి రాణి,ఎంటమాలజీ ఏఈ తిరుపతయ్య,జిహెచ్ఎంసి శానిటేషన్,రాంకీ విభాగ అధికారులు,సిబ్బంది తో కలిసి బస్తీ లో ఉన్న సమస్యల గురించి స్థానిక నాయకులతో కలిసి పర్యటించి,పలు గల్లీ లలో సకాలంలో సానిటేషన్ సిబ్బంది రావడం లేదు అని దాని వల్ల చెత్త రోజురోజుకు పెరిగిపోయి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని బస్తీ వాసులు తెలుపడంతో వెంటనే డీసీ గారికి రోజు వారీగా సానిటేషన్ సిబ్బంది ని పంపవలసినదిగా ఆదేశించిన కార్పొరేటర్.అలాగే బస్తీ లో ఇంకా ఎం అయినా సమస్యలు ఉన్నాయి బస్తీ లో తిరిగి తెలుసుకున్న స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు.అనంతరం కనుకుంట పోలీస్ క్వాటర్స్ ముందు ఉన్న బస్తీ లో తిరిగి,ఖాళీగా ఉన్న పాత ఇళ్లలో చెత్త నింపుతున్నారు అని తెలిసి వెంటనే తొలగించాలి అని ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించి,ఆదేశించడం జరిగింది.అలాగే కొన్ని ప్రాంతాలలో నీరు నిలిచి దోమల బెడద పెరుగుతుంది అని,పర్యటనలో తెలిసి స్ప్రే చేయించి,నీరు నిలువ ఉంచుతున్న ఇంటి వారికి నోటీస్ ఇయ్యమని ఆదేశించడం జరిగింది.వారితో శ్రీనివాస్ రాజు,సత్యనారాయణ రెడ్డి,పాషా,శ్యామ్ తదితరులు.

# అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులను పంపిణీ చేసిన

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ప్రజా గొంతుక న్యూస్ 1 08 2025




మెదక్ జిల్లావెల్దుర్తి మాసాయిపేట మండలాల కేంద్రంలోని రైతు వేదిక వద్ద వెల్దుర్తిమాసాయిపేటమండలం లోని అర్హులైన నీరుపేదలకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ . రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని అలాగే ఏ పథకాల లో ఎంపిక కావాలన్నా ప్రభుత్వ పథకాల పొందాలన్నా వైద్యం విషయంలో కానీ చదువు విషయంలో కానీ రేషన్ కార్డు ప్రామాణికం కాబట్టి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు తెలియజేశారు.. గత ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల కాలంలో దాదాపు 647479 లక్షల మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేయడం జరిగింది.అలాగే ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన కానీ ఇప్పటికీ చాలా గ్రామాల్లో గ్యాస్ సబ్సిడీ డబ్బులు పడడం లేదు మహాలక్ష్మి స్కీం కింద ఇస్తానన్న మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇప్పటికీ ఒక్క మహిళకు కూడా ఇవ్వలేకపోయారు వెంటనే ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఇచ్చి హామీని నిలబెట్టుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. అలాగే చాలా గ్రామాల్లో రెండు లక్షల పైన ఉన్న వాళ్లకు రుణమాఫీ కాలేదు కాబట్టి ఆ టెక్నికల్ సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. వర్షాకాలం వంట నాట్లు పూర్తవుతున్న దశలో యూరియా కోసం రైతులు ఇబ్బంది పడకుండా అన్ని కేంద్రాలలో యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు మేలు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మెదక్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ వైస్ మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి పలు గ్రామాల కార్యదర్శులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బీసి విద్యుత్ ఉద్యోగి బ్రహ్మేంద్రరావు పదవి విరమణ, జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి ఆగస్టు 1 (ప్రజా గొంతుక)



తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగ సంస్థ కార్యనిర్వక అధ్యక్షులు బ్రహ్మేంద్ర రావు పుట్టినరోజు పదవీ విరమణ సందర్భంగా కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీలోని తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో కార్యాలయం నుంచి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బ్రహ్మేంద్రరావు కుటుంబ సభ్యులు, బీసీ విద్యుత్ ఉద్యోగ సంస్థ అధ్యక్షులు కొండపాక కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, ప్రేమ్, వెంకటేష్ కూకట్పల్లి సీనియర్ జర్నలిస్ట్ దాసరి రాహుల్ ప్రదీప్, మిత్రుమండలి, పి ఎల్ ప్రసాద్, బుల్లెట్ రవి, రవీందర్, రూబిన్, హరికుమార్, సత్య, అర్జున్, శంకర్ నాయుడు, భాను, ప్రవీణ్, మారుతి సాగర్, అనిల్ యాదవ్, ప్రసాద్ గౌడ్, రాధికా గౌడ్, కిషోర్, శంకర్, మహేష్, గోపి జయనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానుల మధ్య ఘనంగా ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువులతో సత్కరించి పూల దండలు ను వేసి బ్యాండ్ మేళం మధ్య టపాసులు కాలుస్తూ ఘనంగా సత్కరించి ఊరేగింపును వారి ఇంటి దగ్గరికి తీసుకువెళ్లారు.

# ఫోర్జరీ సంతకం చేశాడంటూ ఫిర్యాదు

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్ ఆర్థిక లావాదేవీల విషయమై, ఫోర్జరీ సంతకం చేశాడంటూ ఓ వ్యక్తి పోలీసులను ఆశ్రయించిన ఘటన తిరుమలాయపాలెం మండలంలో చోటుచేసుకుంది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం .మండలంలోని బీరోలు శివారు, బంధంపల్లి గ్రామానికి చెందిన, ఓ వ్యక్తి అదే గ్రామానికి చెందిన, ఓ వ్యక్తి అనే వ్యక్తి వద్ద తీసుకున్న అప్పు నిమిత్తం,తన సంతకం



ఫోర్జరీ చేశాడని శుక్రవారం తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఇందిరమ్మ ఇండ్లు పేరు తొలగించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన అని మార్చండి...

బిజెపి అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల బిజెపి అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కి వినతిపత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ,, ఇందిరమ్మ ఇండ్లు అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కి మీ వాటా ఎంతనో అలాగే



కేంద్రం వాటా ఎంతను చెప్పాలని అలాగే మన ప్రియతమ నేత ప్రధానమంత్రి ప్రతి ఒక్క పేద కుటుంబాలకు ఇల్లు కావాలని ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద తెలంగాణ ప్రభుత్వానికి ఇండ్లు మంజూరు చేయగా దానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అని పేరు పెట్టింది ఇందిరమ్మ ఇండ్లు పేరు తొలగించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద వచ్చిన ఇండ్లకు నరేంద్ర మోడీ పేరు అలాగే వారి చిత్రపటాన్ని పెట్టాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ పేరు పెట్టకపోతే బీజేపీ మండల శాఖ తరపున పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు దీక్షలు చేస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్, జీదుల రాజయ్య, పోలోజు శ్రీహరి, మండల కార్యదర్శి కొత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బూత్ అధ్యక్షుడు రాచర్ల అశోక్, శతర్ల కుమారు, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ పేదప్రజలకు వరం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 01 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 51 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.30,67,000/- ముప్పై లక్షల అరవై ఏడు వేల రూపాయల ఆర్థిక



సహాయానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరమని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, పోతుల రాజేందర్, ఎండి.ఇబ్రహీం, ఎల్లం నాయుడు, శ్రీధర్ రెడ్డి, రాంచందర్, భాస్కర్ రెడ్డి,వెంకటేశ్వర రావు, వెంకట్ నాయక్, పూర్ణ, వెంకటేష్, శ్రీకాంత్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో భారీగా చేరికలు....

పలు పార్టీల నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ సభ్యత్వ స్వీకరణ

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 01 (ప్రజాగొంతుక) : కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై స్వయంగా పార్టీ సభ్యత్వం స్వీకరిస్తున్నారని రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్, హనుమంత్ ల ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ కు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ... కాంగ్రెస్ అందిస్తున్న ప్రజాపాలనను మెచ్చి ప్రజలు స్వయంగా పార్టీలో చేరుతున్నారన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా చేరడం చూస్తేనే అర్థమవుతుంది. ప్రభుత్వ పని తీరు అన్నారు. భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్ర రాజు, హనుమంతు, శ్రీనివాస్, భీమ్ రాజ్, నవీన్, విజయ్, పవన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే తరాల తలరాత మారుతుంది... నోముల శ్రీనివాసరెడ్డి

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఉమ్మడి కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేసిన నోముల శ్రీనివాసరెడ్డి ఉద్యోగ విరమణ సమావేశాన్ని విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎఫ్ఏసీ హెచ్ఎం శ్రీకాంత్ మాట్లాడుతూ.. సన్మాన గ్రహీత శ్రీనివాసరెడ్డి సేవలను కొనియాడారు. బోధనలో డిజిటల్ పరిజ్ఞానంలో వారి అనుభవాలు పాఠశాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంఈఓ రామ్ కిషన్ రాజు మరియు డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యారంగం క్షీణిస్తున్న ప్రస్తుత దశలోనూ అత్యుత్తమ బోధనతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న శ్రీనివాసరెడ్డి సేవలు అమూల్యమైనవని తెలిపారు. గత పాఠశాలలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది వారు జీవితంలో స్థిరపడేలా కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. వృత్తి జీవితంలో చివరి పని దినం రోజున సైతం స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని సేవలు అందించిన ఆయన వృత్తి నిబద్ధతను కొనియాడారు. కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మరియు సన్మాన గ్రహీత కు సమీప బంధువైన రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బావ శ్రీనివాసరెడ్డి విద్యా రంగంలో ఉత్తమ బోధనతోపాటు తమ కుటుంబంలో సైతం మంచి విలువలతో ఉన్నత ప్రమాణాలను పాటించారని పేర్కొన్నారు.సమావేశంలో పాల్గొన్న పొత్కపల్లి పాఠశాల పూర్వ విద్యార్థి శనిగరం రాంచందర్ మాట్లాడుతూ.. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన తాను ఉపాధ్యాయుల సహకారంతో ఎదిగి ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ లో ఇంజనీర్ గా పనిచేస్తున్నానని , ఉపాధ్యాయుల సేవలు పొంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మరొక పూర్వ విద్యార్థి వెంకటస్వామి మాట్లాడుతూ.. సార్ నేర్పిన పాఠాలతో తాను స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించానని పేర్కొన్నారు.సన్మాన గ్రహీత నోముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. సుదీర్ఘ వృత్తి జీవితంలో విద్యారంగంలో ఎగుడు దిగుడులు ఎన్నింటినో చూసానని , ప్రస్తుత ప్రభుత్వ విద్యా రంగం నిర్జీవంగా మారిపోయిందని, నిరుపేద పిల్లలు మరింత శ్రమించి విద్యలో రాణించి ఉన్నత స్థానాల్లో నిలబడాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తి జీవితం నుండి విరమణకు చిహ్నంగా పాఠశాల అందజేసిన డిజిటల్ స్టైలస్ (పెన్) ను హెచ్ఎం శ్రీకాంత్ కు తిరిగి అందజేస్తూ ఉద్వేగానికి లోనయ్యారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ప్రదీప్ ,సుధారాణి ,రాజేంద్రం మహంకాళి, శ్రీధర్ రెడ్డి, ఝాన్సీ, మోహన్, ఉమా, దుర్గయ్య లు విద్యార్థులతో కలిసి ఉద్యోగ విరమణ పొందిన శ్రీనివాస రెడ్డిని శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీత విద్యార్థులందరికీ ఆంగ్ల డిక్షనరీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల బోధకులు రాజేంద్రం వ్యాఖ్యాతగా వ్యవహరించి అందరిని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు పత్తి రాజేందర్ రెడ్డి డిటిఎఫ్ నాయకులు నవీన్, దాసరి రవీందర్, విశ్రాంత ఉపాధ్యాయులు రాజేశ్వరరావు సమ్మి రెడ్డి మరియు ఎమ్మార్సీ సిబ్బంది రాజన్ నాయక్, శ్రీకాంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.








## వాజపేయి నగర్ అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- వాజపేయి నగర్ శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు , ఈవెంట్ ను ఘనంగా నిర్వహించామని అంగన్వాడీ టీచర్ రమాదేవి తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాజపేయి నగర్ లో బాలింతలు గర్భిణీలను సెంటర్ కు ఆహ్వానించారు .



తల్లిపాల వారోత్సవాలను ఈనెల 1వ తారీఖు నుండి 7వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించాలని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ ఆదేశానుసారం కార్యక్రమాలు ఏడు రోజులపాటు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బాలింతలకు,గర్భిణీలకు, కౌమార దశలో ఉన్న బాలికలకు, మహిళలకు తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. తల్లిపాలు చాలా శ్రేష్టమైనవి అని అన్నారు. బిడ్డ పుట్టగానే తల్లిపాలను పట్టాలని సూచించారు. తల్లిపాలు అంటే అమృతంలా పనిచేస్తాయని, పోషక విలువలు పరిపుష్టంగా ఉంటాయని, రోగ నిరోధక శక్తి పెంచుతుందని పేర్కొన్నారు. పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలు పట్టించాలని విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం, ఈవెంట్లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ జయశీల,వాజపేయి నగర్ ఏఎన్ఎం వి.మంగ,సానియా,ఆశా కార్యకర్త సరిత,యాకలక్ష్మి,ఝాన్సీ, స్వరూప,జ్యోతి,ఆయా మంగ, బాలింతలు,గర్భిణీలు,పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవ్యవస్థ ప్రతిష్టను పెంచేవిధంగాపని చేయాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మిశారద ప్రజా గొంతుక న్యూస్, (ఆగష్టు 01)సూర్యాపేట: న్యాయశాఖ ఉద్యోగులు న్యాయవ్యవస్థ యొక్క ప్రతిష్టను పెంచే విధంగా పని చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మిశారద అన్నారు. గురువారం రాత్రి సూర్యాపేట జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సూర్యాపేట జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం న్యాయమూర్తులను నూతనంగా ఎన్నికైన సభ్యులు ఘనంగా సన్మానించారు.ఎన్నికల అధికారులుగా కె.వెంకటరెడ్డి, శ్యామ్ సుందర్ వ్యవహరించారు.సూర్యాపేట జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా డి.మధుసూదనరావు, ప్రధాన కార్యదర్శిగా జీ.బ్రహ్మారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా ఏ.సంజయ్ కుమార్, కోశాధికారిగా జునైద్ బిన్ హమీద్, గౌరవ అధ్యక్షులుగా టీ.విజయభాస్కర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏ.మహేందర్,ఉపాధ్యక్షులుగా పి.సైదా నాయక్, కెవి శ్రీకాంత్, ఏ.ఉమ,బి.శ్రీకాంత్ రెడ్డి, ఎం.శ్వేత, సంయుక్త కార్యదర్శులుగా పి.నాగాంజనేయులు, ఏ.మధుకర్, జె.నాగరాజు, పి.సుభాష్, మహిళా అధ్యక్షురాలుగా కె.రజనీ దేవి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా ఎన్. ప్రవీణ్, సభ్యులుగా ఎస్.రాకేష్,జీ.వెంకటేశ్వర్లు, ఎస్.సుజిత్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్, బి.వినయ్, వి.శ్రవణ్ కుమార్, పి.సత్యేంద్ర కుమార్, వి.లక్ష్మిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి.రజిత, ఏవో పి.వెంకటరెడ్డి,నల్లగొండ జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాతంగి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసినకాంగ్రెస్‌పార్టీ నాయకులు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:01 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ మూడో వార్డ్ కి చెందిన శాగంటీ సైదులు అనారోగ్యం కారణంగా 20%-07-%2025 నాడు స్వర్గస్తులైనారు, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కుకుడాల ఆంజనేయులు 3000/బి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి బొంగరాల యేసురాజు,గడ్డం రమణయ్య,నామని సుధాకర్,చిన్న, పొట్టేపాక ఏసు, నాగరాజు,ప్రశాంత్, దాసు, నరేశ్, పాల్గొనడం జరిగింది.

## ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాల అందించడం పై దృష్టి పెట్టాలి.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

విద్యా బోధనలు ఏఐ టూల్స్ వాడకం పట్ల అవగాహన పెంచుకోవాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాల అందించడం పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో



మెరుగైన విద్య అమలు పై రామగుండం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ఉపాధ్యాయుల నుంచి సలహాలు సూచనలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలలో ప్రతి రోజు పిల్లల కు ఏఐ ల్యాబ్ లో కనీసం 20 నిమిషాలు హాజరయ్యే విధంగా షెడ్యూల్ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థి ప్రమాణాలు పెంచేందుకు ఏఐ టూల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు రాబోయే 5 సంవత్సరాల పాటు ఎటువంటి మార్పులు చేయాల్సిన అవసరం లేకుండా అవసరమైన మౌలిక వసతుల కల్పన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.ప్రతి పాఠశాలలో 30 శాతం విద్యార్థులు చురుగ్గా ఉంటారని, కొంచెం ఉపాధ్యాయులు శ్రద్ధ పెడితే మరో 40 శాతం విద్యార్థులు సైతం బాగా చదువుతారని, మిగిలిన 30 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడం చాలెంజ్ గా తీసుకుని ఉపాధ్యాయులు పని చేయాలని, చివరి విద్యార్థి వరకు మనం చెప్పే పాఠాలు అర్థాలు కావాలని అన్నారు. తరగతి గదిలో బోధన లో పిల్లలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి అన్ అకాడమీ పనులు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు 3 నెలలో పూర్తి చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులకు తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం వల్ల ఉపాధ్యాయుల చాలా వరకు పని భారం తగ్గుతుందని అన్నారు .పాఠశాల సంబంధించి సంపూర్ణ వివరాలు యూ.ఐ.డి.సి పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. విద్యార్థులు వర్క్ బుక్ ఉపయోగించేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు కంప్రహెన్షన్ స్కిల్ వస్తే గణితం సైన్స్ సోషల్ బాగా అర్థం చేసుకుంటారని, బేసిక్ విద్యా ప్రమాణాల పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 02 ఆగస్ట్ 2025




# బాలల విముక్తి భవిష్యత్తు కు దిక్సూచి

బిగ్ సెల్యూట్ నల్గొండ పోలీస్..! నల్లగొండ జిల్లా: ప్రతినిధి :షేక్ షాకీర్ ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:01 ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం ద్వారా ఒక్కరు కాదు..ఇద్దరు కాదు..లఏంకంగా 106 మంది పసిపిల్లల భవితవ్యం అంధకారంలో మునిగిపోకుండా విముక్తి కల్పించిన జిల్లా పోలీస్ బాస్ ఒక్క జూలై నెలలో 90 కేసులలో 106 మంది బాల కార్మికుల రెస్క్యూ..కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగింత...కేంద్ర హోంశాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్ర పోలీస్ శాఖ నేతృత్వంలో ప్రతీ ఆరు నెలలకొసారి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో ఆపరేషన్...బాలకార్మికులు, వ్యభిచార కూపంలో చిక్కుకుపోయిన మైనర్లను, వీధిబాలలను, ఇటుకబట్టీలో నిర్బంధ కార్మికులుగా ఉన్నవారిని, ముష్టి మాఫియా చేతుల్లో బందీలుగా ఉన్నవారిని,ఇండస్ట్రియల్ కంపెనీల్లో పని చేసే వారిని కాపాడేందుకు ఈ కార్యక్రమాలను చేపట్టిన అధికార యంత్రాంగం...నల్లగొండ జిల్లా పరిధిలోని మూడు సబ్ డివిజన్లలో ఎస్పీ నేతృత్వంలో పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారుల సమన్వయంతో టీమ్ లుగా ఏర్పాటైఒక్క జూలై నెలలోనే 90 కేసుల్లో 106 మంది పిల్లలను రెస్క్యూ చేయడం వీరిలో 94 మంది బాలలు 12 మంది బాలికలు వీరంతా ఎక్కువగా ఇతర రాష్ట్రాలు బీహార్, చత్తీస్గడ్, ఒరిస్సా, యూపీ మరియు ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు కావడం గమనార్హం...జిల్లా పోలీసులకు ఆపరేషన్ లో పాల్గొన్న అధికారులకు జిల్లా ప్రజల ప్రశంసల జల్లు.బాల కార్మికులకు చేత పనులు చేయించుకుంటే కఠిన చర్యలు తప్పువు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.జిల్లాలో బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలి.బాల కార్మికులకు చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై చర్యలు తప్పవు...వీధి బాలలను, బాల కార్మికులను చూసినప్పుడు, డయల్- 100 లేదా 1098 లేదా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచన..

# సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా

## పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. సుల్తానాబాద్ మండలం చిన్న కల్వల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు,ఎంపియూపిఎస్, ప్యాక్స్ ఎరువుల గోడౌన్, నారాయణ పూర్ గ్రామంలోని ఎంపిపిఎస్,, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రం, సుల్తానాబాద్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, తహసిల్దార్ కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నారాయణపూర్ గ్రామంలోని హపాఠశాలల వద్ద శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి రాబోయే ఐదేళ్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. సుల్తానాబాద్ మండలంలో 526 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, 94 ఇండ్లు బేస్మెంట్ వరకు పూర్తయ్యాయని అన్నారు. చిన్న కల్వల గ్రామం లో మంజూరైన 15 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు గజాల నుంచి 600 చదరపు గజాల స్థలం లోకి నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణలో ఉండేలా చూడాలని అన్నారు.ఎరువుల గోడౌన్ లో స్టాక్ పరిశీలించిన కలెక్టర్ రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని, ఎవరైనా రైతులు పాస్బుక్ తీసుకురాకుండా వస్తే వారిని తిరిగి పంపవద్దని వారు ఎక్కడ సాగు చేస్తున్నారు తెలుసుకొని కావాల్సిన ఎరువులు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ ఆసుపత్రిలో ఫార్మసీ, ఔట్ పేషెంట్ వార్డు, జనరల్ వార్డు, పిల్లల వార్డు, గర్భిణీ మహిళలకు వార్డు ను పరిశీలించారు. సుల్తానాబాద్ ఆసుపత్రిలో నెలకు 29 ప్రసవాలు జరుగుతున్నాయని తెలుసుకున్న కలెక్టర్ అవసరమైన అదనపు సిబ్బంది, స్కాన్ మిషన్ మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం సుల్తానాబాద్ తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి లో వచ్చిన ఆన్లైన్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, తహసిల్దార్ బషీరుద్దిన్,మండల పంచాయతీ అధికారి సమీర్ రెడ్డి, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, పంచాయతీరాజ్ ఏఈ సచిన్, మండల విద్యాశాఖ అధికారి రాజయ్య , మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తారమ్మ తల్లి దేవాలయంలో బోనాల ఉత్సవాలు




శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగష్టు 01 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయంలో రేపు ఆదివారం ఉదయం 10-00 గంటలకు శ్రావణ మాస బోనాల పూజా సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రజలకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నా ఆహ్వానాన్ని మన్నించి శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు తప్పకుండా హాజరయ్యి తమ ఆతిథ్యాన్ని స్వీకరించి అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామన్నారు.

# నాగార్జునసాగర్ డ్యామ్ సందర్శనకు వచ్చు యాత్రికుల కోసం పోలీసు శాఖ సూచనలు......



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు: 01ఘాట్ రోడ్పై వాహనదారులకు జాగ్రత్తలు:నాగార్జునసాగర్ వెళ్ళే మార్గం పూర్తిగా ఘాట్ రోడ్ గావున, వాహనదారులు అత్యంత జాగ్రత్తతో వాహనాలను నడపవలెను. అధిక వేగం తీవ్ర ప్రమాదానికి దారితీసే అవకాశం ఉన్నందున వేగానికి నియంత్రణ పాటించవలెను. అలాగే, ముందు వెళ్తున్న వాహనాలను అతిక్రమించి ఓవర్టేక్ చేయడం మృత్యుపాశమై తలపడే ప్రమాదం కలిగి వుంటుంది. కనుక ఓవర్టేకింగ్ తప్పించుకొని నెమ్మదిగా, నియమాల ప్రకారం వాహనాలు నడపవలెను.వాహనాల పార్కింగ్ గురించి:వాహనాలను రహదారి పై ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయవద్దు. కేవలం పోలీసు శాఖ నిర్దేశించిన పార్కింగ్ ప్రాంతాలలోనే వాహనాలను నిలపవలెను.కృష్ణానదిలోకి దిగడం నిషేధం:ప్రస్తుతము కృష్ణానదిలో నీటి ప్రవాహం అత్యంత వేగంగా సాగుచున్నందున, భద్రత దృష్ట్యా నదిలోకి దిగడం పూర్తిగా నిషేధించబడినది. సందర్శకులు ఈ నిబంధనను తప్పనిసరిగా గౌరవించవలెను.డ్యామ్పై ప్రవేశం నిషేధం:సందర్శకుల రద్దీ అధికంగా ఉన్నందున భద్రతా పరంగా ఎర్త్ డ్యామ్ మరియు మెయిన్ డ్యామ్పైకి ప్రవేశించడం పూర్తిగా నిషేధించబడినది. సందర్శకులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలెను.వ్యక్తిగత వస్తువుల సంరక్షణ:సందర్శకుల సంఖ్య అధికంగా ఉండడం వలన యాత్రికులు తమ నగదు, విలువైన వస్తువులు మొదలైనవి స్వయంగా జాగ్రత్తగా భద్రపరచుకోవాలి.ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా నడవాలి:వాహనదారులు ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా పోలీసు అధికారుల సూచనలు పాటిస్తూ యాత్రను కొనసాగించవలెను.చట్టపరమైన చర్యలు:పై సూచనలను పాటించకపోతే, సంబంధిత యాత్రికులపై పోలీసు శాఖ చట్టపరమైన చర్యలు తీసుకొనవచ్చు. అందుకు వారు పూర్తిగా బాధ్యత వహించవలసి వుంటుంది.



# ఘనంగా ఈదులకంటి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు ,రాజకీయ చాణిక్యుడు, సామాజిక సేవ కార్యకర్త ఈదుల కంటి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు పాల్గొని శాలువలతో, సన్మానించి పుష్పగుచ్చం అందించారు. కేకులు కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈదులకంటి ప్రతాప్ రెడ్డి ప్రజా సేవకులు అని కొనియాడారు. గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, వారి సేవ కార్యక్రమాలు ఇంకా రానున్న రోజుల్లో ఎన్నెన్నో చేయాలని కోరుకుంటున్నాం అని తెలియజేశారు. ఎమ్మెల్యే పల్లా సహకారంతో బిఆర్ఎస్ పార్టీ మండలంలో బలోపేతానికి వారు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, సిద్ధిరాంరెడ్డి, అజీమ్, జావీద్ ,సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, షబ్బీర్,బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ పడిగెల కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



ప్రజా గొంతుక/మల్యాల,మల్యాల మండలం రామన్నపేట గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం రామన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన తదుపరి కార్యకర్తలకు ముఖ్య నాయకులకు స్థానిక ఎలక్షన్లలో గెలుపు కోసం దిశ నిర్దేశం చేశారు.



సంక్షేమ పథకాలు అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.అలాగే నూక పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నులుగొండ భూమయ్య రైతు బీమా చెక్కు ఐదు లక్షల రూపాయలు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది..రామన్న పేట గ్రామానికి చెందిన నేరెళ్ల సాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం 5000/- రూపాయలు అందించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..



# అర్ధరాత్రి వసతిగృహాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు1)పాపన్నపేట మండలం కొత్తపల్లి ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని అదనపు కలెక్టర్ నగేష్ రాత్రి 9 గంటల సమయంలో ఆకస్మికంగా పరిశీలించారు.ముందుగా పరిస్థితి గృహంలో విద్యార్థులతో మమేకమై వారి సామర్థ్యాలను పరిశీలిస్తూ వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయి, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, అనే విషయాలను స్వయంగా విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు,కార్పొరేట్ స్థాయి ధీటుగా ప్రభుత్వ సంక్షేమ వసతి. గృహాల్లో విద్యార్థినివిద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయని మంచిగా చదువుకుని సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ ఆకాంక్షించారు.

# మత్స్యశాఖ అధ్యక్షుడు గా పొన్నెబోయిన క్రాంతి కుమార్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామ మత్స్యశాఖ నూతన అధ్యక్షుడు గా పొన్నెబోయిన క్రాంతి కుమార్ ను నారాయణపురం గ్రామ మత్స్యశాఖ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారిని శాలువలతో, సన్మానించి ,శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామంలో మత్స్య కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తానని నారాయణపురం గ్రామ మత్స్యశాఖ నూతన అధ్యక్షుడు పొన్నెబోయిన క్రాంతి కుమార్ అన్నారు .రైతుబంధు వలె మత్స్యకారులకు పథకాన్ని అమలు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన మత్స్యకారులకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తనకు మద్దతు తెలిపిన మత్స్యకార సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నెబోయిన సిద్ధుమల్లు,ఇండ్ల బుచ్చిరాములు,పొన్నెబోయిన బాలయ్య,ఇండ్ల పెద్దరాములు,ఇండ్ల కృష్ణ,పుచ్చులునర్సింహులు,పొన్నెబోయిన భాస్కర్,పొన్నెబోయిన యాదగిరిపొన్నెబోయిన రాజు,ఇండ్ల చిన్నరాములు,పొన్నెబోయిన చంటి, పొన్నెబోయిన బిక్షపతి,పొన్నెబోయిన నర్సింహులు,ఇండ్ల సిద్దులు,పొన్నెబోయిన చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.